



నల్లగొండ వార్త


నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 7, ఫిబ్రవరి 2023 16 పేజీలు


# జన జాతర




2 లో..


**ప్రభాతవార్త సూర్యాపేట- నడిగూడెం:** సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి పెద్ద గట్టు జాతరలో భాగంగా రెండవరోజైన సోమవారం నిర్వహించిన బోనాల సమర్పణ ఉత్సవం కన్నులపండువగా జరిగింది. చౌడమ్మ తల్లికి భక్తులు బోనాలు సమర్పించారు. గంపలప్రదర్శనతో ప్రారంభమైన లింగమంతులస్వామి జాతర ఈనెల 9 వరకు జరగనున్నందున భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటున్నారు. యాదవులతో పాటు అన్ని వర్గాల ప్రజలు సాంప్రదాయ దుస్తులు ధరించి జాతరలో పాల్గొని కన్నులవీందుగా తిలకిస్తూ భగవంతుని కృపకు పాత్రులవుతున్నారు.

## కాలం చెల్లిన వాహనాలు ఇక స్క్రాప్‌కే

**వెహికిల్స్ స్క్రాపింగ్ పాలసీని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం**
**వాహనదారులకు ప్రోత్సాహకాలు**
**దశల వారీగా తొలగింపుకు చర్యలు**

నడిగూడెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త : కొత్త కొత్త మోడల్స్ వాహనాలు మార్కెట్‌లోకి వస్తున్నాయి. పారిశ్రామికవేత్తలు ముందుకొచ్చి పెట్టుబడులు పెడుతున్నారు. కొత్త కొత్త కంపెనీలు స్థాపిస్తున్నారు. నూతన వాహనాల ఆవిష్కరణకు శ్రీకారం చుడుతున్నారు. ఆధునిక యుగంలో ప్రజల అవసరాలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. ఉదయం ఇంటి నుండి బయలుదేరితే తిరిగి చీకటి పడే లోపు గమ్యం చేరుకోవాలి. దీంతో ప్రతి ఒక్కరికి వాహనాలు అవసరమవుతున్నాయి. అందుకే వాహనాల కొనుగోలు తప్పడం లేదు. ఏదో ఒక వాహనం కొనుగోలు చేసుకుని అవసరాలను తీర్చుకుంటున్నారు. ఈ క్రమంలో వాహనాల సంఖ్య పెరిగి శబ్ద కాలుష్యం కూడా పెరుగుతుంది. కాలం చెల్లిన వాహనాలను వినియోగిస్తుండంతో కాలుష్యానికి కారణమవుతుంది. కాలుష్యం పెరుగుతున్నందున కేంద్ర ప్రభుత్వం కాలుష్య నివారణ చర్యలకు శ్రీకారం చుట్టింది. పర్యావరణ పరిరక్షణలో భాగంగా కర్బన ఉద్గారాల తగ్గింపుపై కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాలం చెల్లిన వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడంతో రోడ్లపై నడిపేందుకు అనుమతి ఇవ్వకూడదనే నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం వచ్చింది.


2 లో..


## ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు**




16లో...





# కన్నుల పండువగా బోనాల సమర్పణ ఉత్సవం

మొదటి పేజి తరువాయి..

కళాకారులు నిర్వహించిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఉదయాన్నే భక్తులు బారులు తీరారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు, ఆలయ కమిటి సభ్యులు, అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. ఓలింగా నామస్మరణతో, సాంప్రదాయ నృత్యాలతో పెద్ద గట్టు పరిసరాలు మార్మోగాయి. మహిళలు శివాలతో కాళ్ల గజ్జెలు, భేరీల చప్పుళ్లతో, త్రిశూలాల విన్యాసాలతోభారీగా పెద్ద గట్టుకుచేరుకొని మొక్కులు సమర్పించుకున్నారు. ఆదివారం అర్ధరాత్రి కేసారంనుండి దేవరపెట్టెను ప్రదర్శనగా పెద్ద గట్టుకు తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డితోపాటు దేవాలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు. లింగమంతులస్వామి ఆశీర్వదించాలంటూ వేడుకున్నారు. రెండవరోజైన సోమవారం పెద్ద గట్టుజాతర సందర్భంగా రాష్ట్ర మంత్రులు జగదీష్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌గౌడ్, ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్‌రెడ్డి, గాదరి కిశోర్, తెలంగాణ షీప్ అండ్ గోట్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర మ్రన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్,డిసిఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్ తదితరులుపాల్గొన్నారు. లింగమంతులస్వామికి మొక్కులు తీర్చుకున్నారు. చౌడమ్మ తల్లికి బోనాలు సమ ర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లక్షలాది సంఖ్యలో భక్తులు జాతరకు తరలిరావడం రాష్ట్రాభివృద్ధికి నిదర్శనమన్నారు. కాళేశ్వరం మొదటి ప్రతిఫలం అందుకున్న ప్రాంతం సూర్యాపేట అనా న్నరు. గోదావరి జలాలతో లింగమంతులస్వామి పాదాలు కడిగేభాగ్యం కెసిఆర్‌కే దక్కిందన్నారు. లింగమంతులస్వామి ఆశీస్సులతో దేశంలోనే సూర్యపేట, నల ్లగొండ జిల్లాలు వరిఉత్పత్తి లో మొదటిస్థానంలోఉన్నాయన్నారు. పంటలు బాగా పండాలని, ప్రతి ఒక్కరికీ లింగమంతులస్వామి ఆశీస్సులు ఉండాలని వారు ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాలకు సమా న గౌరవం కల్పిస్తుందన్నారు. ఇదిలా ఉండగా అధికారులు నిరంతరం పర్యవేక్షించారు. భక్తులకు సౌకర్యాల కల్పన లో అన్నిరకాల జాగ్రత్తలు తీసుకున్నారు. జాతర వద ్ద తప్పిపోయిన వారిని హెల్ప్‌లైన్ చెంతకు చేర్చారు. వైద్యకేం ద్రాలలో చికిత్సలు కూడా జరిపించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కోటాచలం ఎప్పటికపుడు వైద్య సదుపాయాలను పర ్యవేక్షించారు. భక్తుడు స్పృహ తప్పి పడిపోవడంతో వెంటనే వైద్యసిబ ్బంది వైద్యచికిత్సలు చేయి ంచారు. అదేవిధంగా జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బంది లేకుండా జిల్లా ఎస్‌పి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్య ంలో నిరంతర పర్యవేక్షణ కొనసాగుతుంది. కలెక్టర్ ఎస్.వెంకటరావు అధికారుల పనితీరును నిరంతరం పరిశీలిస్తున్నారు. తగిన సూచనలు, సలహాలు ఇస్తూ సమస్యలు లేకుండా చూడాలని సూచిస్తున్నారు. విద్యాసంస్థలకు జాతర సందర్భంగా సోమవారం సెలవు ప్రకటించారు.







# కాలం చెల్లిన వాహనాలు ఇక స్క్రాప్‌కే

మొదటి పేజి తరువాయి..

కాలం చెల్లిన వాహనాల సంఖ్య ఎక్కువగా ఉండడంతో రోడ్లపై నడిపేందుకు అనుమతి ఇవ్వకూడదనే నిర్ణయానికి కేంద్ర ప్రభుత్వం వచ్చింది. 2021-22 బడ్జెట్‌లో వెహికల్ స్క్రాపింగ్ పాలసీని కేం ద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు చెందిన డొక్కు వాహనాలను 2023, ఏప్రిల్ 1 నుండి స్క్రాప్‌గా మార్చేయాలని కేంద్ర రోడ్డు రవాణా హైవేల మంత్రిత్వశాఖ ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వానికి చెందిన పాత వాహనాలను స్క్రాప్‌గా మారి ్చ వాటి స్థానంలో కొత్తవి కొనుగోలు చేయడానికి నిధులు అధనంగా మంజూరుకు హామీ ఇచ్చింది. 2023-24 బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు నిధుల మంజూరు విషయమై ప్రసంగంలో ఆమె ప్రకటించారు. కాలం తీరిన వాహనాలను స్క్రాప్‌గా మార్చడంతో పర్యావరణానికి మేలు జరగడంతో పాటు కాలుష్యం తగ్గుతుంది. ఆధునిక వాహనాలపై వాహనదారుల దృష్టి మళ్లించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కొత్త వాహనాలతో వాహనదారులకు చమురును ఆదా చేయవచ్చు. వాహనదారులకు నిర్వాహణ ఖర్చు కూడా తగ్గుతుంది. కాలం చెల్లిన వాహనాలను స్క్రాప్‌గా మార్చడంతో సదరు రంగంలో పెట్టుబడులు పెరగడంతో పాటు ఉద్యోగ అవకాశాలు కూడా కలుగతాయంటున్నారు. పెట్రోల్, డీజిల్ ఇంధనాలతో నడిపే వాహనాలను తగ్గించి విద్యుత్‌తో నడిచే(ఎలక్ట్రిక్) వాహనాలను సంఖ్యను పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతుంది. ఈ నేపథ్యంలో కేంద్ర బడ్జెట్‌లో రాయితీలు కూడా ప్రకటించడంతో భవిష్యత్‌లో వీటి ధరలు తగ్గనున్నాయి. కాలం చెల్లిన వాహనాలను స్క్రాప్‌గా మార్చే వాహనదారులకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు కూడా ఇవ్వనుంది. స్క్రాప్ వాహనం విలువ ఎంతో స్క్రాప్ కేంద్రంలో నిర్ధారించి సదరు పైకాన్ని చెల్లిస్తారు. అంతే కాకుండా స్క్రాపింగ్ సర్టిఫికెట్ కూడా అందజేస్తారు. ఈ సర్టిఫికెట్ ఉన్న వారికి కొత్త వాహనం విలువలో 5 శాతం డిస్కౌంట్ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం సదరు ఉత్తరు ్వల్లో పేర్కొంది. కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ఫీజులో కూడా మినహాయింపు ఉంటుంది. పాత వాహనాలను వెహికల్ స్క్రాపింగ్ పాలసీ ప్రకారం తుకు ్కగా మార్చనున్నారు. రవాణా వాహనానికి రిజిస్ట్రేషన్ గడువు మామూలుగా 15 స ంవత్సరాలు ఉంటుంది. ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోకపోతే స్క్రాపింగ్ పాలసీ ప్రకారం వాహనం రిజిస్ట్రేషన్ రద్దు అవుతుంది. ఈ నేపథ్య ంలో సదరు వాహనాన్ని తుక్కుగా మార్చాల్సి ందే. ప్యాసింజర్ వాహనాలు 20 ఏళ్లు దాటిన హెవీ కమర్షియల్ వాహనాలకు ఇతర కమర్షియల్ వాహనాలకు గడువు ముగిసిన తరువాత రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. టెస్టింగ్ కేంద్రాల్లో ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించాల్సి ఉంటుంది. లేని పక్షంలో రిజిస్ట్రేషన్ రద్దు అయ్యే అవకాశాలు ఉంటాయి. ఏది ఏమైనప్పటికీ కాలం చెల్లిన వాహనాలకు తిరిగి ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తీసుకోకపోతే రిజిస్ట్రేషన్లు రద్దు కానున్నాయి. అనంతరం స్క్రాప్‌గా మార్చకపోతే వెహికల్ స్క్రాపింగ్ పాలసీ కింద చర్యలు తీసుకుంటారు. కాలం చెల్లిన వాహనాలను దేశవ్యాప్తంగా పరిశీలిస్తే లక్షల సంఖ్యలో ఉంటాయి. ఈ క్రమంలోనే కేంద్ర ప్రభుత్వం స్క్రాపింగ్ పాలసీని ప్రవేశపెట్టి దశల వారీగా అమలుకు చర్యలు తీసుకుంటుంది.

## మంత్రి కేటిఆర్ ఆశీర్వాదం తీసుకున్న ఉద్యమ నేత పడిగెల రాజు



**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, ఉద్యమనేత ఎంపీపీ భర్త పడిగెల రాజు తన జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని అసెంబ్లీ ఆవరణలో మంత్రి కేటిఆర్‌కు పూల మొక్క అందజేసి ఆశీర్వాదం తీసుకున్నారు. మంత్రి కేటిఆర్ పడిగెల రాజుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండేపల్లి ఎంపిటిసి భర్త బుస్స లింగం తదితరులు ఉన్నారు.

## నేడు ధ్రువీకరణ పత్రాల పరిశీలన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచితంగా గ్రూప్ 2, 3, 4లో శిక్షణ కోసం నేడు ధ్రువీకరణ పత్రాల పరిశీలన నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగాల నియామకాల కోసం ఎంపిక కాబడిన యువతీ, యువకులకు పెద్ద కల్వలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేపట్టడం జరుగుతుందని, సకాలంలో హాజరు కావాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా హాత్ సే హాత్ జోడో అభియన్ యాత్ర

## డీసీసీబీ అధ్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్

*తుంగతుర్తి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్ర ముఖ్య ఉద్దేశమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు చెవిటి వెంకన్నయాదవ్ జోడో అభియాన్ పాదయాత్ర కన్వీనర్ గుడిపాటి నర్సయ్యలు అన్నారు. సోమవారం నియోజవకర్గ స్థాయిలో మండల కేంద్రంలో చేపట్టిన హాత్ సే హాత్ జోడో అభియాన్ పాదయాత్రలో పాల్గొని మాట్లాడారు. ఈ పాదయాత్రలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందనే విషయాన్ని ప్రతి ఇంటికి వెళ్లి వివరించడంతో పాటు ప్రజల సమస్యలను తెలుసుకుంటామన్నారు. దేశంలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా



ఈ యాత్ర రాష్ట్రంలో చేపట్టినట్లు తెలిపారు. 20003లో వైఎస్సార్ చేపట్టిన పాదయాత్రలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి వచ్చిందని, ప్రస్తుతం 2023లో చేపడుతున్న పాదయాత్రలో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నేటి వరకు నెరవేర్చలేదని అన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని, డబుల్ బెడ్ రూమ్ ఇస్తామని చెప్పి నేటికి సంవత్సరాలు గడుస్తున్న ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు. కాంగ్రెస్ నాయకుల్లో మనస్పర్థలు వీడి కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరిగారి ప్రీతం, రాష్ట్ర నాయకులు ఇటీకాల చిరంజీవి, డాక్టర్ వడ్డేపల్లి రవి, ఎన్ఎస్ఐయూ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, వేల్పుల రమేష్, దొంగరి గోవర్దన్, కొమ్ము జోహార్ కొండరాజ్, తో పాటు నియోజకవర్గ పరిధిలోని మండలాల అధ్యక్షులు కార్య దర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా అందించాలి: కుమారస్వామి

*ఆలేరుటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:*

ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కిందపడి గాయపడి మృతి చెందిన కుటుంబాలకు 10 లక్షల రూపాయల ఎక్స్రేషియా అందించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపటి వెంకటేశ్ ఆలేరు మండలం అద్యక్ష కార్యదర్శులు పూజారి కుమారస్వామి, మిట్ట శంకరయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలేరు మండలం, టంగుటూరు గ్రామానికి చెందిన దూసరి శ్రీనివాస్ శనివారం సాయంత్రం ప్రమాదవశాత్తు తాటి చెట్టు పైనుండి పడి తీవ్రంగా గాయపడడం వలన, నడుము, వెన్ను పూస విరగడం వలన, ఉస్మానియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న అతనిని సోమవారం పరామర్శించి, అదేవిధంగా తాటిచెట్టు మీద నుండి పడి గాయపడిన నందనం గ్రామానికి చెందిన మట్టకుమార్‌గౌడ్, సిద్దిపేట జిల్లాకు చెందిన స్వామిలు నాగోల్ సుప్రజ హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మద్య కాలంలో అత్యదికంగా గీత కార్మికులు తాటి చెట్లు పైనుండి పడి తీవ్రంగా గాయాలు కావడం, అలాగే వారు పూర్తిగా వృత్తి చేయలేని స్థితిలో ఉంటున్నారు.



కొందరు మరణిస్తున్నారు. కావున ప్రబుత్వం వెంటనే వారికి ఎక్రేషియా పది లోల రూపాయలు ఇవ్వాలని, గాయపడి వృత్తి చేయలేనివారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వం గీతా కార్మికులకు సేఫ్టీమోకులను ఇవ్వాలని కోరారు.

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు చేరుతున్నాయి

## మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య

*ఆలేరుటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:*



పార్టీల కతీతంగా సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలో మొదటి వార్డులో కౌన్సిలర్ చింతలపాణి సునీత శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పథకం రాష్ట్రంలో మొత్తం 12 లక్షల మంది కళ్యాణలక్ష్మి ద్వారా లబ్ది పొందారని తెలిపారు. రానున్న రోజుల్లో కేసీఆర్ సంక్షేమ పథకాలే మరోసారి అధికారంలోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బెతీ రాములు, కోఆప్షన్ సభ్యులు ఎండీ రియాజ్, పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేశ్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ ఆడేపు బాలస్వామి, మల్లేష్, ముదిగొండ శ్రీకాంత్, ఎండీ మహమ్మద్, ద్వారపు శంకర్, జింకల భగత్, బింగి గణేష్, మన్నే సంతోస్, టింకు, కందుల కృష్ణ, వీఆర్ఏ తేజ్, చింతకాయల తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలు కుటుంబానికి బీఆర్ఎస్ నాయకుని ఆర్థిక సాయం

*పెన్‌పహాడ్, పిబ్రవరి 6, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన తోడును పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబానికి సోమవారం జిల్లా బీఆర్ఎస్ యువజన నాయకులు కెసిరెడ్డి కోటిరెడ్డి కుటుంబానికి ఐదువేల రూపాయలు ఆర్థిక సాయాన్ని గ్రామ యువత ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో నిరుపేద కుటుంబాలకు సహకారం అందించామని ముందు కూడా అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు బొల్లం నాగరాజు, సురేష్, విజయ్, ఉపేందర్‌రెడ్డి, కొమ్ము నాగరాజు, నరేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన సంకినేని

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో కొనసాగుతున్న లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్యల జాతరకు బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు సోమవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు మన్మధరావు, సలిగంటి వీరేంద్ర, సంద్యాల సైదులు, మండల అద్యక్షులు పోకల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అబీద్, నాయకులు ఉప్పల క్రాంతిరెడ్డి, చెన్ను రమణారెడ్డి, వెంకన్న, జూలకంటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న చీదెళ్ల జాతర

## కన్నుల పండుగగా ప్రభ బండ్లు ప్రదర్శన

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని చీదెల్ల గ్రామంలో కొనసాగుతున్న శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య జాతర రెండవ రోజు అట్టహాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా ఇంటికొండ ప్రభబండ్లు కట్టి, మహిళా కోలాటాల మద్య, బోనాలతో ఆలయం వద్దకు చేరుకొని అమ్మవారికి నేపధ్యాలు సమర్పించారు. జాతర నేపథ్యంలో గ్రామానికి బందువుల రాకతో పండగ వాతావరణం నెలకొంది. గత సంవత్సరం ఇదే సమయంలో కొంత గలిబిలి జరుగగా ఈ సారి అటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రత నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం జరుగకుండా ఆలయ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి ఏర్పాట్లు చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాద్యాక్షులు సంకినేని వెంకటేశ్వర రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి వెంకటరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, వివిధ పార్టీల నాయకులు గుర్రం అమృతారెడ్డి, కీర్తి వెంకట్‌రావు, సలిగంటి వీరేంద్ర, పోకల రాములు, చినపంగి నర్సయ్య, వరికల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్‌లో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

*పెన్‌పహాడ్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:*



మండల కేంద్రంలో సచిన్ టెండుల్కర్ క్రికెట్ అసోసియేషన్ వారి ఆద్వర్యంలో పెన్‌పహాడ్‌లో ఐకెపి మార్కెట్ గ్రౌండ్‌లో సోమవారం శనగాని సైదులు గౌడ్ టోర్నయమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెన్‌పహాడ్ సర్పంచ్ తూముల శ్వేత సురేష్‌రావు మొదటి బహుమతిగా 30 వేల పదహార్లు ఇవ్వడం చాలా సంతోషకరమని అన్నారు. రెండవ బహుమతిగా చనగాని హుస్సేన్ లింగమ్మగౌడ్ 20వేల 16 రూపాయలు, తృతీయ బహుమతిగా పదిహేనువేల పదహార్లు కట్టోజు నరేష్, చతుర్ద బహుమతిగా పదివేల పదివేల పదహార్లు డాక్టర్ మతకాల చలపతిరావు డాక్టర్ అపర్ణ అందించనున్నారరిన ఆయన తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములు సమానంగా భావించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తండ నాగరాజు, కట్టుజు నరేష్, పేరూరి వెంకటేశ్వర్లు, పేరాల నాగేంద్ర, కొండేటి గోపి, చనగాని సైదులు, చనగాని రాంబాబు, దేవేందర్, శ్రీకాంత్, సూరి, సాలబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం

*ఆలేరుటౌన్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:*

టీపీసీసీ రాష్ట్ర అద్యక్షులు రేవంత్‌రెడ్డి చేపట్టిన హాత్ సే హాత్ జోడో యాత్రకు మేడారం సమ్మక్క సారక్క మొలోగు జిల్లా తడ్వాయ్ నుండి ప్రారంభమయ్యిన యాత్రకు బయలుదేరిన సందర్భంగా సోమవారం ఆలేరులో ఎన్‌హెచ్ 163 జాతీయ రహదారిపై టీపీసీసీ కార్యదర్శి జనగాం ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కురుమ గొంగడి కప్పి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యసాగర్, గాజుల దశరథ, కొల్లూరు గ్రామశాఖ అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, పిల్లల్లమ్మారి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థి దశలోనే పరిపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

విద్యార్థి దశలోనే పరిపాలన, నాయకత్వ లక్షణాలను పెంపొందింపజేస్తూ వారిలో దేశభక్తి, సమాజం పట్ల అవగాహన పెంచేందుకు స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఎంతగానో దోహదపడుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. తాళ్లసింగారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఒకరోజు విద్యార్థులే ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజా ప్రతినిధులుగా సమర్థవంతంగా విధులు



నిర్వహించి పలువురిని మన్ననలను పొందారు. జిల్లా కలెక్టర్‌గా అదిత్య, డిఇఓగా అభినవ్, డిప్యూటీ డిఇఓగా హర్షిత, ఎంపిడిఓగా అకిఆల్, ఎంఇఓగా తులసి, ఎంఎస్ఓగా యుగేందర్, కాంప్లెక్స్ హెచ్ఎంగా రాకేష్, హెచ్ఎంగా దీక్షిత, ఎస్ఎంసి చైర్మన్‌గా రేవంత్‌లు వ్యవహరించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులను కౌన్సిలర్ బత్తుల రాజ్యలక్ష్మీ స్వామిగౌడ్, మాజీ సర్పంచు సుర్వి నర్సింహగౌడ్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధనరెడ్డి, ఉపాధ్యాయులు రేగట్టె రాజిరెడ్డి, సుర్వి కీర్తి, పద్మజ, ఉమ, మండల నోడల్ ఆఫీసర్ చాప్ల నాయక్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మురళి మోహన్, ఎస్ఎంసి చైర్మన్ పంజాల కవిత కృష్ణ, మాజీ ఎంపిటిసి మందారి మార్కు, సాలమ్మ, కవిత, సునిత, పారిజాత, మహేశ్వరీ, పూలమ్మ తదితరులున్నారు.

# దివ్యాంగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

దివ్యాంగులపై సానుభూతి కాకుండా వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు గుత్తికొండ కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం కొండమడుగు గ్రామంలో తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా, గ్రామశాఖలను కొండమడుగు సర్పంచు తలా రాజేష్‌బాబు, ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, నాయకులు వాకిటి శ్రీలత చంద్రశేఖర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు గోద సంపత్‌కుమార్, రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి చందుపట్ల శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మెరుగు శివకృష్ణల ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా అధ్యక్షునిగా కనకబోయిన నాగరాజు, జిల్లా ఇంచార్జ్‌గా రామిడి భగవంత్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షునిగా మచ్చ డాక్టర్ రాంప్రసాద్, కార్యర్శిగా మద్దూరి నవీన్, సంయుక్త కార్యదర్శిగా శ్రీకాంత్‌చారి, కోశాధికారిగా సిహెచ్.నర్సదలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్, డబుల్ బెడ్ రూం ఇండ్లను మంజూరు చేయాలన్నారు. వికలాంగులకు బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేసి వారికి సముచిత ప్రాధాన్యత కల్పించాలన్నారు. రానున్న రోజుల్లో హక్కుల సాధన కోసం మరింత చురుగ్గా పనిచేయాలన్నారు.

# పెద్దకొండూరులో దివీస్ ఉచిత పశువైద్య శిబిరం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

జగ్రామాల అభివృద్ధితో పాటు మూగ జీవాలు, పాడి పశువుల సంక్షేమం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమని పెద్దకొండూరు సర్పంచు కాయితి రమేష్ అన్నారు. దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం సహకారంతో గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డా॥ పృద్వీరాజ్ ఆధ్వర్యంలో వైద్య బృందం పశువులకు వైద్య పరీక్షలను నిర్వహించి



ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. కార్యక్రమంలో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, వైద్య సిబ్బంది తదితరులున్నారు. అదే విధంగా మండలంలోని ఎనగంటితండా, అల్లాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాల్లో డా॥శశిధర్ ఆధ్వర్యంలో వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. ఉచితంగా సమకూర్చిన అందులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పాఠశాలల ఉపాధ్యాయులు, దివీస్ అధికారులు గోపి, వంశీకృష్ణ, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

# కంటి వెలుగు ద్వారా ఎంతో మందికి మేలు

**బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమానికి అనూహ్య స్పందన లభిస్తుందని మండల రైతు కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి అన్నారు. అన్నంపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యంను దృష్టిలో పెట్టుకుని ప్రవేశపెట్టిన కంటి వెలుగు దేశానికి ఆదర్శనీయమన్నారు. వయోభేదం లేకుండా ప్రతి ఒక్కరిలో కంటి చూపు సమస్య నెలకొందన్నారు. ఇంటి వద్దనే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి వారికి మెరుగైన వైద్యం అందించేందుకు ఈ పథకాన్ని సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టారని, ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచు బొక్క వసుమతి జైపాల్‌రెడ్డి, ఎంపిటిసి కొలను సత్యవతి శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచు కె.కొండల్‌రెడ్డి,



పంచాయతీ వార్డు సభ్యులు, గ్రామస్తులు, ఆరోగ్య సిబ్బంది తదితరులున్నారు.

## హామీలు అమలు పర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం: జై వీర్‌రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6**: ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పరచడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని కుందూరు జైవీర్‌రెడ్డి అన్నారు. సోమవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు అడ్డి అడ్ జోడో యాత్రలో భాగంగా ప్రధాన సెంటర్‌లో 3వ వార్డులో ఇంటింట నిర్వహించిన పాదయాత్రలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం దళితులకు 3 ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం ఇళ్లు, నిరుద్యోగ భృతి హామీలు అమలు పరచడంలో విఫలమైందని అదే విధంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ, కూడా ఇంత వరకు అమలు చేయలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజలను మభ్యపెడుతున్నాయని విమర్శించారు. అంతకు ముందు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను ప్రారంభించారు. మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, చింతల చంద్రారెడ్డి, కుందూరు రాజేందర్‌రెడిడ, గౌని రాజారమేష్‌యాదవ్, వెంపటి శ్రీనివాస్, కుక్కడాల అంజనేయులు, జూపల్లి శ్రీనివాస్, సైదులు, గడ్డం రమణయ్య, సుధాకర్, పాంపాటి శ్రీనివాస్, నకిరేకంటి సైదులు, బొంగరాల ఏసురాజు, చందునాయక్, సర్దార్‌నాయక్, కుందూరు రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో ప్రవేశాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

**చౌటుప్పల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లక్కారం ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో 2023-2024 విద్యా సం.రానికి గాను 6వ తరగతిలో వంద సీట్లకు, 7 నుంచి 10వ తరగతి వరకు మిగిలియున్న సీట్ల భర్తీ కోసం ప్రవేశ పరీక్షలకు నోటిఫికేషన్ విడుదల అయినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె.దీవ తెలిపారు. సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ప్రవేశ పరీక్షల కోసం దరఖాస్తులు చేసుకునేందుకు ఈ నెల 15వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 16న నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## నిరుపేదలకు భరోసా ముఖ్యమంత్రి సహాయ నిధి



**బీబీనగర్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

దేశంలో ఎక్కడా లేని విధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ప్రజా రంజక పాలన అందిస్తుందని రైతు బంధు మండల కో-ఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం అన్నంపట్ల గ్రామానికి చెందిన నీరుడు నరసింహకు భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరు అయిన రూ.1.14 లక్షల చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు జైపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలు వైద్యం కోసం ఆర్థికంగా ఇబ్బందులకు గురి కావద్దన్న లక్ష్యంతో సిఎం కేసిఆర్ సిఎంఆర్ఎఫ్ నుంచి అధిక నిధులు వెచ్చిస్తున్నారని, ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యకరమంలో సర్పంచు బొక్క వసుమతి జైపాల్‌రెడ్డి, మాజీ సర్పంచు పర్వతం కృష్ణ, పర్వతం శ్రీశైలం, కందాడి దేవేందర్‌రెడ్డి, కందాడి బాల్‌రెడ్డి, కసగోని అంజనేయులు, కసగోని కృష్ణ, భాస్కర్, ఏర్పుల శ్రీశైలం, ఏర్పుల పెద్ద శ్రీశైలం తదితరులున్నారు.

## బాలల పరిరక్షణ కోసం పాటుపడాలి : ఎంపిపి



**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

బాల బలికల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో స్నేహిత కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల పరిరక్షణ కమిటీల ఏర్పాటు, బాలలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి మంగ్యా నాయక్, ఎంపిడిఓ రాములు, మెడికల్ ఆఫీసర్ జోస్నా, ఎంపిఓ నర్సింహారావు, సూపర్‌వైజర్ శ్రీదేవి, మండల సమాఖ్య అధ్యక్షులు, ఎంపిటిసిలు, సర్పంచులు, అంగన్‌వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులున్నారు.

## ముందస్తు అరెస్టు

**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి గిరిజన తండాను రెవిన్యూ గ్రామంగా ప్రకటించి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, సేవాలాల్ మహారాజ్ జయంతి రోజున సెలవు ప్రకటించాలని, పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం లంబాడి హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో అసెంబ్లీని అడ్డుకునేందుకు నారాయణపురంలో హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేనావత్ జలందర్‌ను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో మండల అధ్యక్షులు కొర్ర దేవా నాయక్, రవి నాయక్ తదితరులున్నారు.

# అత్యంత వైభవంగా స్వామివారి కల్యాణం

**హుజూర్‌నగర్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఫణిగిరిగట్టువద్ద సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామివార్లను పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులే బోయిలుగా దివిటీల వెలుగుల్లో, సన్నాయి వాయిద్యాలతో గట్టుపైనుండి కళ్యాణ మండపం వర కు పల్లకీలో చేరుకున్నారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో అశేష భక్తులమధ్య స్వామివార్లకు ఎదుర్కోళ్లు నిర్వహించి కన్నుల పండువగా కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి రజిత దంపతులు స్వామివార్లకు తలంబ్రాలు అందించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం గట్టు



వద్ద వివిధ సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు నిర్వహించి భక్తులను అలరింపజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శానంపూడి సై దిరెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ దేవాలయాల అభివృద్ధి తెలంగాణ ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ ఉత్స వాల నిర్వహణ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేసు ్తందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోగు జు ్జల కొండారెడ్డి, ట్రస్ట్ సభ్యులు ముడుంబై రామకృష్ణమాచార్యులు, జగన్నాధాచార్యులు, ఎంవి.ప్రసాద్, దామోదరాచారు ్యలు, నరి ్సంహాచార్యులు, అర్చకులు రాఘవాచార్యులు, నర్సిం హాచార్యులు, భాస్కరాచారు ్యలు, మురళీచా ర్యులు, మోహనకృష్ణమాచార్యులు, భావనా చార్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర ్సన్ గెల్లి అర్చన రవి, మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు గుండా ఫణికుమారి, ఒరుగంటి నాగేశ్వరరావు, ములకలపల్లి రాము, దొంగరి మంగమ్మ, గుంజ భవాని, అమరబోయిన సతీష్, గంగరాజు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, దొంతిరెడ్డి పద్మరెడ్డి, ఎడ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా అమరవరం లింగమంతుల జాతర

**హుజూర్‌నగర్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

మండలపరిధిలోని అమరవరం గ్రామంలో సోమవారం జరిగిన చిన్నగట్టు లింగమంతుల జాతర అంగరంగ వైభవ ంగా జరిగింది. ఈ జాతర ప్రతి రెండు సంవత్సరాల కొకసారి జరుగుతుంది. అమరవరం పరిసర గ్రామాల ప్రజ లు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకొని తెల్లవారుజామునుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ ఉత్సవాలను ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి



దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

గ్రామంలో కోలాట ప్రదర్శనలు ప్రారంభించి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల అభివృద్ధికి, జాతర ఉత ్సవాలకు ప్రత్యేక నిధులు కేటాయించి వాటికి గుర్తింపు తెస్తున్నారన్నారు. లింగమంతుల సా ్వమి ఆశీరా ్వదాలు ప్రజలందరికి ఉండి చల్లగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కొప్పులసైదిరెడ్డి, సర్పంచ్ గుజ్జుల సుజాత అంజిరెడ్డి, మాజీ మారె ్కట్ కమిటి చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీమున్సి పల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ , మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి, నాయకులు, ప్రజా ప్రతి నిధులు, భక్తులు తదితరులు

# ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

**తిరుమలగిరి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన ఉపాధి హామీ పనులపై గత నెల 25నుండి ఈనెల 5 వరకు మండలంలోని 16 గ్రామపంచాయితీలకు 8 టీమ్‌లతో సామాజిక తనిఖీ నిర్వహించారు. తనిఖీ వివరాలపై మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదిక కార ్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డివో కిరణ్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ఉపాధి హామీ పనులు కూలీలకు కల్పించి ఎప ్పటికపుడు కూలీల ఖాతాలో డబ్బులు జమ అయే ్యవిధంగా చూడాలన్నారు. గ్రామాలకు తనిఖీ సందర్భంగా వచ్చిన అధికారులకు చిన్న చిన్న సమస్యలు ఉంటే గ్రామసభలలో నే పరిష్కారం చేసుకోవాలని చెప్పారు. మొక్కల పెంపకంలో ఎలాంటి జాప్యం జరగకుండా వాటిని సంరక్షించాల ని సూచించారు. 100రోజులు పూర్తయిన వారి వివరాలు అందించాలని లేనట్లయితే వారు పనిలోకి వస్తే కూలీ డబ్బులు వారి ఖాతాలో జమ కావని తెలిపారు. 100 రోజులు పూర్తయిన వారి వివరాలు ఎప ్పటికప్పుడు కూలీలకు



తెలియజేయాలని సూచించారు. కూలీల డబ్బులు ఖాతాలో జమచేయడంలో ఎవరు జాప ్యం చేసినా వారిపైచర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్య క్రమంలో ఎంపిపి నెమరుగొముల స్నేహలత, ఏపిడి పెంటయ్య, విజిలెన్స్‌అధికా రి ప్రవీణ్, ఎంపిడివో ఉమేష్‌చారి, ఏపివో లక్ష్మి, ఎంపివో మారయ ్య, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, తనిఖీ బృందాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలను ప్రభుత్వాలు ఆదుకోవాలి

**దామరచర్ల ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

ప్రజలకు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించాయని నిరుపేదలకు ఇండ్లు నిర్మించేలా చర్యలు చే పట్టాలంటూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు వినోద్‌నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను పేదలకు పంపిణీ చేయాలని,అ ర్హులైన వారికి డబల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలని, ఖాళీస్థలం ఉన్నవారికి ఇండ్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షలు అందజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేయాలని, సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సమరశీల



పోరాటాలకు సిద్ధమని అన్నారు. అనంతరం పలు డిమాండ్లతోకూడిన వినతిపత్రాన్ని ఇంఛార్జ్ తహసిల్దార్ ఖాదర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపానాయక్, దయానంద్, సుభానీ, కరీమున్నీసా, రవి, గోపి, వీరన్ననాయక్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వరస్వామి తిరుకళ్యాణమహోత్సవం

**హాలియా, ప్రభాతవార్త. ఫిబ్రవరి 6:**

అనుముల మండలం మారేపల్లి గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం బ్రహ్మోత్సవాల్లో బాగంగా సోమవారం స్వామివారి తిరుకళ్యాణమహోతసతవం ఘనంగా నిర్వహించారు. గజవాహన సేవ, అరగింపు, భక్తులకు తీర్థప్రసాదం వినియోఎగం నిర్వహించారు. కళ్యాణానికి విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం కందాల శ్రీనాధుల దాతృత్వంలో ఏర్పాటు చేశారు. బ్రహ్మోత్సవంలో బాగంగా మంగళవారం రథోత్సవం, బుధవారం నవకళాభిషక్రం, చక్రతీర్ధం, నిర్వహించనున్నట్లు అలయ ఈవో



అండి నాగిరెడ్డి తెలిపారు. రాత్రి వేళలో నిర్వహించే పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అకట్టు కున్నాయి. కళ్యాణమ హోత్సవం కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ గడిద



శ్రీకాంత్‌యాదవ్, సర్పంచ్ గుండెబోయిన వెంకన్నయాదవ్, అలయ అర్చకులు శేషాచార్యులు, బొమ్మపాల వెంకన్న, వెంకయ్య, పద్మ, మల్లేష్, శివ, శంకరయ్య, శేషాచార్యులు తదిరతులు పాల్గొన్నారు.

# వైభవంగా రుద్రాభిషేకములు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, సహస్రనామార్చనలు, పంచామృతాభిషేకములు, హారతులు, అన న్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారిగుజ్జుల కొండారెడ్డి, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకె ల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఉద్యమ గాయకుడు శ్రీకాంత్‌కు నంది అవార్డ్

**తిరుమలగిరి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**



తెలంగాణ ఉద్యమకళాకారుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో మలిదశ ఉద్యమంలో స్వరాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఉద్యమ కవి, గాయకుడు తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామానికి చెందిన పాలకుర్తి శ్రీకాంత్‌ను హనుమకొండలో ఆర్ట్స్ కళాశాల ఆడిటోరియంలో సోమవారం శాలువాలతో సత్కరించి నంది అవార్డ్‌ను అందించారు. అతనితోపాటు ప్రజా ఉద్యమగాయకులు విమలక్క, నేర్నాల కిశోర్, ధర్మ అంజన్న, మద్దెల సందీప్, మానుకోట ప్రసాద్‌లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల ఐక ్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఎం.వెంకన ్న, పాలపాటి రాజు, డప్పు బాబు, ముత్ర సురేందర్, వరంగల్ స్వప్న, రాములు, మంజుల, నాగలక్ష్మి, కవులు, గాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్రు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తిరుమలగిరి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

తిరుమలగిరి మున్సిపాల్టీకేం ద్రానికి చెందిన పాలబిందెల రామచంద్రు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌తో ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబానికి తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజు సోమవారం రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. రామచం ద్రు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్య క్రమంలో ఆరోగ్య ఫౌండేషన్ సభ్యులు వంశీ, విజయ్,వారి కుటుంబసభ్యులు తదితరులు పాల్గొ న్నారు.

# కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



**తిరుమలగిరి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను 66 మందికి ఎంపిపి నెమరుగొముల స్నేహలత సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్టీ వైస్ చైర మ్రన్ ఎస్.రఘునందన్‌రెడ్డి, తహసిల్దార్ రమణారెడ్డి, నాయబ్ తహసిల్దార్ కళ్యాణ్, ఆర్ఐ ప్రసన్న, వీఆర్ఏలు, లబ్దిదారులు తదితరు పాల్గొన్నారు.

# పంట మార్పిడి ద్వారానే అధిక దిగుబడులు

**కెవికే శాస్త్రవేత్త లవకుమార్**

మోతె, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త: పంట మార్పిడి కింద పప్పు ధాన్యాలు సాగు చేయడం ద్వారా అధిక ఆదాయంతో పాటు ఆహార భద్రతను సాధించవచ్చని కెవికె సీనియర్ సైంటిస్ట్, హెడ్ ఇంచార్జి బి. లవకుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని రావిపహాడ్ గ్రామంలోని రైతు వేదికలో శ్రీ అరవింద కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లి వారు జాతీయ ఆహార భద్రత పథకంలో భాగంగా మినుము పంట సాగుపై సామూహిక ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయడంలో భాగంగా రైతులకు మినుము విత్తనాలను పంపిణీ చేసి పంటసాగుపై అవగాహన కల్పించారు. మినుములో 25 శాతం మాంస కృత్తులు ఉంటాయని వీటి వినియోగం వల్ల పోషకాహార లోపాన్ని నివారించుకోవచ్చు అని అన్నారు. ఈ సందర్భంగా కెవికె అగ్రనామి శాస్త్రవేత్త డి. నరేస్ మాట్లాడుతూ పప్పు దినుసుల సాగును ప్రోత్సహించడానికి గాను ఎంపిక చేసిన రైతులకు మినుము విత్తనాలతో పాటు విత్తన శుద్ధి కొరకు రైజోబియం జీవన ఎరువులను, పాస్పేట్ బ్యాక్టీరియా, పోటాస్ బ్యాక్టీరియా, ఇతర కీలక



ఉత్పత్తులను ఉచితంగా పంపిణీ చేసి తోడ్పడుతున్నమని అన్నారు. ప్రతి రైతు జీవన, సేంద్రియ ఎరువులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. పెసర, మినుము పంటలలో చీడపీడలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు ఎ. కిరణ్, డి. ఆదర్స్, మండల వ్యవసాయ విస్తరణ అధికారి యు. కార్తీక్, రైతులు ఉప్పలయ్య, మల్లారావు, వస వెంకన్న, కేతిరెడ్డి శ్రీను, పెరుగు లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా లక్ష్మీనరసింహుని కళ్యాణోత్సవం

**ఘనంగా ఎదుర్కోలు కార్యక్రమం**

అర్వపల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:



జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అర్వపల్లి శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అర్ధరాత్రి స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఎదుర్కోలు కార్యక్రమం అంగరంగ వైభవంగా పురవీధుల్లో ఊరేగింపులు కోలాటాలతో అత్యంత భక్తిశ్రద్ధలతో ఎదురుకోలు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అర్ధరాత్రి స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవ కార్యక్రమం అంగరంగ వైభవంగా కమనీయంగా నిర్వహించారు. ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలని ముత్యాల తలంబ్రాలను ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ సమర్పించారు. ఈ కళ్యాణోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుక, లక్ష్మీ నర్సయ్యయాదవ్, జడ్పీటీసీ దావలు వీరప్రసాద్, సర్పంచ్ బైరబోయిన సునీత, రామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, దేవాలయ డైరెక్టర్లు, నాయకులు భక్తులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## హాత్ సే హాత్ అభియాన్ యాత్రను విజయవంతం చేయండి

మఠంపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర విజయవంతమైన సందర్భంగా ఏఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పిలుపు మేరకు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు భూక్యా మంజునాయక్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర విజయవంతమైన సందర్భంగా దానికి కొనసాగింపుగా హాత్‌సే హాత్ జోడో అభియాన్ కార్యక్రమం విధులు, కార్యాచరణపై కార్యకర్తలకు వివరించారు. గడప గడపకు వెళ్లి ప్రతి ఒక పౌరుడికి యాత్ర సారాంశం తెలియజేయాలని కార్యకర్తలు సమిష్టి కృషితో పని చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాడవతండా, మంచ్యతండా సర్పంచ్‌లు గోవిందునాయక్, మీనా సక్రియానాయక్, మాజీ జడ్‌పిటిసి సింగారపు అరుణ సైదులు, కుక్కల నాగరాజు, శ్రీనివాస్ తెల్లపాటి, గుండెపంగు నాగుల్‌మీరా, పెద్దారపు పున్నయ్య, వల్లపుదాసు మహేష్‌గౌడ్, దుర్గయ్యగౌడ్, చీనానాయక్, నర్సింహారెడ్డి, కొండల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు బృహత్తర కార్యక్రమం

**- జడ్‌పిటిసి రాపోలు**

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం బృహత్తరమైనదని ప్రతి ఒక్కరికి కంటి చూపు కల్పించడమే ముఖ్యమంత్రి కెసిఆర్ లక్ష్యమని జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య అన్నారు. సోమవారం మండలం లోని కల్లూరు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని తహసిల్దార్ సరిత, గ్రామసర్పంచ్ పల్లెపంగు నాగరాజులతోకలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో సిఎం కెసిఆర్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి బీద, ధనిక భేదం లేకుండా ప్రతి ఒక్కరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. శస్త్రచికిత్స అవసరమైన వారికి హైదరాబాద్ లేదా సూర్యాపేట పంపి ఖరీదైన ఆపరేషన్లు ఉచితంగా చేయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు కార్యక్రమం మండల ఇంచార్జ్ సాహితి, ఎంపిడివో శంకరయ్య, ఎంపివో విజయకుమారి, వైద్యాధికారి సీతామహాలక్ష్మి, ఎంపిటిసి నందిపాటి నాగవేణి, కార్యదర్శి పద్మ, వైద్యసిబ్బంది తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



మఠంపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

జనవరి 30న మఠంపల్లి మండలకేంద్రంలోని ఒక సిమెంట్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతిచెందిన మునగపాటిసైదులు కుటుంబసభ్యులను సోమవారం ఓజో ఫౌండేషన్ చైర్మన్ పిల్లుట్ల రఘు పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఆయన వెంట ఓజో ఫౌండేషన్‌నియోజకవర్గ ఇంచార్జ్ కుక్కల వెంకన్న తదితరులున్నారు.

## శివరాత్రికి ముస్తాబవుతున్న సోమప్ప

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలంలోని బూర్గులతండా సమీపంలోని అతి పురాతనమైన సోమప్ప సోమేశ్వర ఆలయం శివ రాత్రికి ముస్తాబవుతుంది. ఈనెల 16నుండి 20 వరకు శివరాత్రి ఉత్సవాలలో భాగంగా భక్తులు అధికసంఖ్యలో హాజరవుతున్నందున వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. ఆలయ కమిటి



## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

మఠంపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయా చార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దశదినకర్మకు హాజరైన ఎస్‌ఏ రజాక్

నూతనకల్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త:

మండల పరిధిలోని సోమ్లాల తండా గ్రామానికి చెందిన మాజీ జడ్పిటీసీ నర్సింగ్ నాయక్ సోదరుడు ఇటీవల మృతిచెందగా సోమవారం వారి దశదిన కర్మకు సూర్యాపేట జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు ఎస్‌ఏ రజాక్ హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ సజ్జన్ నాయక్, నూతనకల్ ఎంపీటీసీ పన్నాల రమమల్లారెడ్డి, నాయకులు దామోదర్‌నాయక్, నాగునాయక్, రవీందర్‌నాయక్, జిలకర చంద్రమౌళి, మొగుల్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు అన్ని హంగులు సమకూరుస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

నేరేడుచర్లటౌన్ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని హంగులు కల్పిస్తుందని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, జడ్‌పిటిసి నర్సయ్యలు పేర్కొన్నారు. మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా మండలంలోని కల్లూరు ప్రభుత్వ పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలించి అనంతరం ఆయన మాట్లాడుతూ ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంతోపాటు విద్యార్థులకు కావలసిన సకల సౌకర్యాలను కల్పిస్తుందన్నారు. తాగునీరు, విద్యార్థులు చదువు కోవడానికి డెస్క్ బల్లాలు, మరుగుదొడ్డి నిర్మాణాలు, తరగతి గదులలో ఫ్యాన్లు, లైటింగ్ ఏర్పాటు చేస్తుందన్నారు. ఎమ్మెల్యే సహకారంతో సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ పల్లెపంగ నాగరాజు, నాయకులు అన్నపురెడ్డి నారాయణరెడ్డి, అనంతు శ్రీనివాస్, చలసాని మాధవరావు, నందిపాటి గురవయ్య, నందిపాటి హిందుజ, అనంతు సైదులు, నాగరాజు, శ్రీనివాస్, ప్రవీణ్, సతీష్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సాగర్ కాల్వలో పడి యువకుడి మృతి

గరిడేపల్లి ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



సాగర్ కాల్వ (పదవనంబర్ కాల్వ)లో ప్రమాదవశాత్తు పడి పోవటంతో ఒక యువకుడు మృతి చెందిన సంఘటన గరిడేపల్లి మండలం ఎల్‌బినగర్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే విజయవాడలోని మైలవరానికి చెందిన షేక్ ఇమ్రాన్(20) నాలుగురోజుల క్రితం నేరేడువర్లలోని బంధువుల ఇంట్లో జరిగే శుభకార్యానికి వచ్చాడు. సోమవారం ఇమ్రాన్ తోటి బంధువులైన మరో ముగ్గురుతో కలిసి ఎల్‌బినగర్‌లో ఉన్న సాగర్‌కాల్వ వద్దకు సరదాగా వచ్చారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కాల్వలో పడిపోయాడు. ఇందులో ఎవరికి ఈత రాకపోవడంతో కేకలు వేయడంతో అక్కడ ఉన్న వారు గమనించి ఇమ్రాన్ కాపాడే ప్రయత్నం చేశారు. కొట్టుకుపోతున్న ఇమ్రాన్‌ను బయటకు తీసుకొచ్చి ఆసుపత్రికి తరలించగా చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. శుభకార్యానికి వచ్చి ప్రమాదవశా త్తు చనిపోవటంతో ఇమ్రాన్ బంధువుల కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది.

## బాధిత కుటుంబాలకు బచ్చుపల్లి ఆర్థిక సహాయం

నకిరేకల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



బిఆర్ఎస్ జిల్లా నాయకులు బచ్చుపల్లి గంగాధర్‌రావు సోమ వారం మండలంలోని మండలా పురం గ్రామానికి విచ్చేశారు. ఈసందర్భంగా పలువురి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా పెద్దఎత్తున యువత గంగాధర్‌రావుకు స్వాగతం పలికారు. తొలుత గ్రామానికి చెందిన నిరుపేదలు అనారోగ్యంతో బాధపడుతుండగా వారికి తక్షణ వైద్య ఖర్చులనిమిత్తం పోరెడ్డి కరుణాకర్‌కి రూ.5వేల,తీగల మరియమ్మకి రూ.3వేల, తీగల సైదమ్మకి రూ.3వేల,వల్లదాస్ క్రిష్ణమ్మకు రూ.3వేల, తీగల శ్రీనుకి రూ.3వేల ఆర్థిక సహాయం అందించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅనుచరుడు దండి రఘు,సాయి,రాజు,అనీల్,బాబు,శంకర్, చంటి,మహేష్,సాయి తేజ ఆనంద్ రాజు శంకర్ అనిల్ భరత్ నరేందర్ బాబు వెంకటేష్ చంటి శ్రీకాంత్,శివ, నవీన్, వేణు, సందీప్, వినయ్‌కిషోర్, బన్నీ పరమేష్, పవన్, దిలీప్, శ్రీను,రమేష్,లక్ష్మయ్య, సోము పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఆపాలి

త్రిపురారం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ఎల్‌హెచ్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు పరచాలని, బడ్జెట్లో గిరిజనుల సంక్షేమానికి సరైన ప్రాధాన్యత నివ్వాలని చేపట్టిన చలో అసెంబ్లీ ఉద్రిక్తలకు దారితీసింది. త్రిపురారం మండల లంబాడ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రమావత్ చంటి ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న సంఘం కార్యకర్తలను సోమవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన రిజర్వేషన్ పెంపును విద్యా ఉద్యోగ రంగాల్లో పారదర్శకంగా అమలు చేయడంతోపాటు,గిరిజన బంధు,అర్హులైన గిరిజనులకు పోడు భూమి పట్టాలనించడంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ సంఘం ఆధ్వర్యంలో ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనను వ్యక్తం చేస్తున్న తమ కార్యకర్త అక్రమ అరెస్టులను ఆపాలన్నారు.అరెస్ట్ చేసిన సంఘం నాయకులను వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈకార్యక్రమంలో దానావత్ శివనాయక్ న్నారు.

# సంక్షేమానికి ఉపయోగపడని బడ్జెట్ - సిపిఎం

గరిడేపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమానికి దూరంగా ఉందని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ విమర్శించారు. మండలంలోని కీతవారి గూడెం గ్రామంలో సోమవారం జరిగిన సిపిఎం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ సంక్షేమరంగాన్ని విస్మరించిందని ఆరోపించారు. ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేస్తామని చెప్పుకునే బిఆర్ఎస్ మాటలకే పరిమితమయ్యారన్నారు. ప్రజలకు ఎంతో అవసరమైన వైద్య రంగానికి 121 కోట్లు కెటాయించడం, రుణమాఫికి 63.25కోట్లు కెటాయించడం సరైందికాదన్నారు. వ్యవసాయ రంగానికి, కార్మిక సంక్షేమానికి ఈబడ్జెట్ ఏవిధంగా ఉపయోగపడేవిధంగా లేదన్నారు. కార్మికవర్గానికి ఎక్కడ ఒక్క పైసా కెటాయించక పోవడం చాలా బాధాకరమన్నారు. వ్యవసాయానికి, కార్మికరంగానికి బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కెటాయించనప్పుడే రా ష్ట్ర, దేశం బాగుపడు తాయన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన డబుల్ బెడ్ రూం హామిని తుంగలోతొక్కి స్వంతం స్థలం ఉన్న వారికి 3లక్షలు ఇవ్వటం ఏమిటని ప్రశ్నించారు. ఇల్లులేని ప్రతి పేదవానికి ఇంటిస్థలంతో పాటు 10లక్షలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు తుమ్మల సైదయ్య, మండల కమిటి సభ్యులు బొల్లెపల్లి శ్రీనివాస్, శాఖ కార్యదర్శి బొమ్మకంటి అంకయ్య, రైతుసంఘం నాయకులు జుట్టుకొం డ వెంకటేశ్వర్లు, ఎల్లావుల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## చేతులు కలిసె..స్నేహితం విరిసె

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



ఆట పాటలు..సంతోష సమయం లోనే కాదు...ఆపదలోనూ అండగా ఉంటామని నిరూపించారు ఆ బాల్య స్నేహితులు. గతనెల 25న అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం పొందిన తమ స్నేహితుడు, పూర్వ విద్యార్థి కుటుంబాన్ని ఆదుకునేందుకు నాటి ఉపాధ్యాయులు, మిత్ర బృందం విరాళాలు పోగు చేసింది. చిట్యాల మండలంలోని ఎలికట్టె గ్రామానికి చెందిన ముదుదుద్ద శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వీరిది పేద కుటుంబం. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు చిన్నపిల్లలు ఉన్నారు. 2006-07 విద్యాసంవత్సరంలో స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదివిన శ్రీనివాస్ బాల్య మిత్రులు, నాటి ఉపాధ్యాయులు ఆపన్న హస్తం అందించారు. పూర్వ ఉపాధ్యాయులు, పదోతరగతి బాల్య మిత్రబృందం రూ.లక్ష, 2004-05 పూర్వ విద్యార్థులు రూ. 17 వేలు, 2007-09 విద్యాసంవత్సరంలో చిట్యాలలోని సాయిభారతి కళాశాలలో చదివిన తోటి మిత్రుల తరుపున కన్నెబోయిన లింగస్వామి రూ. 50వేలు నగదును ఆర్థిక సాయంగా అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. సోమవారం ఈమొత్తాన్ని చెక్కుల రూపంలో శ్రీనివాస్ భార్య సౌజన్యకు పూర్వ ప్రధానోపాధ్యాయులు కుకుడాల గోవర్ధన్ ఆధ్వర్యంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో పూర్వఉపాధ్యాయులు ఆదివాళ్ల వెంకటరాజు,పూర్వ విద్యార్థులు, బాల్య మిత్రులు గొలనుకొండ విజయ్‌కుమార్, కొండకింది వేణుగోపాల్‌రెడ్డి, ఉస్కిళ్ల నాగరాజు, పర్నబోయిన విజయ్, జల్లెల్ల నాగరాజు, ఉయ్యాల నాగరాజు,మహ్మద్ ఇషాక్, బ్రహ్మచారి, పర్నబోయిన శ్రవణ్, గంజి శ్రీకాంత్, కొండపల్లి కృష్ణ పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌ను ఢీకొట్టిన ఆయిల్ ట్యాంకర్

**11 మందికి స్వల్ప గాయాలు,**

**నలుగురికి తీవ్రగాయాలు**

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



వలస కూలీలు ప్రయాణిస్తున్న ట్రాక్టరును ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టడంతో పదిహేను మంది కూలీలకు గాయాలైన ఘటన చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని జాతీయ రహదారిపై సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన 20మంది సూర్యాపేటకు చెందిన దింతగాని వెంకన్న అనే కాంట్రాక్టర్ వద్ద కూలీలుగా చేరారు. వీరంతా చిట్యాల మండలం పెద్దకాపర్తి శివారులోని గాంధీగుడి సమీపంలో ఉన్న ఓ రైతుకు చెందిన వ్యవసాయ క్షేత్రంలో సుబాబుల్ చెట్లు కొట్టేందుకు గాను ఇటీవల సూర్యాపేట నుండి వచ్చారు. కాగా సోమవారం పనిపూర్తి కావడంతో కూలీలంతా కాంట్రాక్టర్ కు చెందిన ట్రాక్టరులో తిరిగి సూర్యాపేటకు బయలుదేరారు.పెద్దకాపర్తి శివారులోని పెద్ద చెరువు ఎదురుగా జాతీయ రహదారిపైనున్న మలుపు వద్ద యూ టర్న్ తీసుకునే క్రమంలో హైదరాబాద్ నుండి మిర్యాలగూడ వైపు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ కూలీలు ప్రయాణిస్తున్న ట్రాక్టరును ఢీకొట్టింది. దీంతో ట్రాక్టర్ ట్రాలీ రోడ్డుపై బోల్తా పడింది. ఈప్రమాదంలో పదకొండు మందికి స్వల్పగాయాలు కాగా, నలుగురికి కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో ట్రాక్టరులో మొత్తం 20 మంది కూలీలు ఉన్నారు. జీఎంఆర్ పెట్రోలింగ్ సిబ్బంది, పోలీసులు గాయపడిన క్షత గాత్రులను చికిత్స నిమిత్తం నార్కట్ పల్లిలోని కామినేని ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో నిరంజన్, సాంబ అనే కూలీలకు తీవ్రగాయాలు కాగా వీరిని నల్లగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించామని పోలీసులు వివరించారు. దీనిపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్ఐ ఎన్. ధర్మా తెలిపారు.



## అంగన్వాడీ భవన నిర్మాణానికి కస్తూరి శ్రీచరణ్ హామీ

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు, గ్రామస్తులు పలువురు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ శ్రీచరణ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి నూతన భవనం నిర్మించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. దీనికి సానుకూలంగా స్పందించిన శ్రీచరణ్ వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభంలోపే భవనం నిర్మాణం పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈసందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచి ఈసం బాబు, ఎంపీటీసీ దేవరపల్లి సత్తిరెడ్డి, ఉప సర్పంచి మెట్టు పరమేష్, ప్రధానోపాధ్యాయులు పంతంగి కరుణాకర్, ఎస్ఎంసీ వైస్ చైర్మన్ బండారు ప్రభాకర్‌రెడ్డి, అంగన్వాడీ టీచర్ సింగిరెడ్డి పరమేశ్వరి, వార్డు సభ్యులు మేడి రాజకుమార్, మెట్టు వెంకటేష్‌యాదవ్, ముద్దం యాదమ్మ, రైసస అధ్యక్షులు బండారు మధుసూదన్ రెడ్డి, నాయకులు బాతరాజు గోపాల్, మేడి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# కన్నుల పండువగా బోనాల సమర్పణ ఉత్సవం



# శతఘటాభిషేకంతో పాత గుట్టలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహాస్వామి దేవస్థానం పాతగుట్టలో వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం పరిసమాప్తి అయ్యాయి. అష్టోత్తర శతఘటాభిషేకంతో ఉత్సవలకు ముగింపు పలికిన అర్చకులు పండిత సన్మానం ఆలయ అధికారులు నిర్వహించారు. 108 కలశములతో మంత్రపుతములైన జలములతో పంచామృతములతో పంచసూక్త పఠనములతో ఎంతో వైభవంగా ఈ వేడుకను నిర్వహించారు. మొదటగా ఉదయం నిత్యారాధనలు అనంతరం మూలవరులకు ఉత్సవ వరులకు





అష్టోత్తర శతఘటభిషేకం నిర్వహించారు. ఉత్సవమును ఆలయ ప్రధాన అర్చకులు, ఉప ప్రధానార్చకులు, అజ్ఞాచార్యులు, అర్యక బృందం పాంచరాత్ర ఆగమరీత్యా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ నరసింహమూర్తి, ఇంచార్జ్ ఈవో రామకృష్ణారావు, డీఈవో దోర్బల భాస్కరశర్మ, ఏఈఓ గజ్వేల్ రమేష్‌బాబు, ఉద్యోగులు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గత నెల 31వ తేదీ నుండి ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు వారం రోజులపాటు అత్యంత భక్తిశ్రద్దలతో ఘనంగా నిర్వహించారు.

# దేశానికి దిక్సూచిలా తెలంగాణ బడ్జెట్

**రాజాపేట ప్రభాతవార్త:**

రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ ప్రజాసంక్షేమం, అభివృద్ధి శిరోధార్యంగా ఉందని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఇది దిక్సూచిలా నిలిచిందని బీఆర్ఎస్ స్థాపించి జాతీయ రాజకీయాల్లోకి ప్రవేశించిన ముఖ్యమంత్రి కేసీఆర్ తన అజెండాను రాష్ట్ర బడ్జెట్ రూపంలో ప్రజల ముందు ఉంచారని టిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఓయూ యూనివర్సిటీ పరిశోధక విద్యార్థి తుంగ బాలు కొనియాడారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నుంఇచ ఎలాంటి సహకారం లేకుండానే రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దని కీర్తించారు. సబ్బండ వర్గాల సంక్షేమం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ, రైతు బంధు, రైతు భీమా, రైతు రుణమాఫీ, పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, దళిత బంధు వంటి పథకాలకు అత్యధిక నిధులు కేటాయించి తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే పరమావధిగా కేసీఆర్ మరోమారు నిరూపించారని ప్రశంసించారు. విద్యా రంగానికి అధిక నిధులు కేటాయించడంతో పాటు రాష్ట్రంలోని యూనివర్సిటీలలో హాస్టల్‌ల పునర్నిర్మాణానికి దాదాపు రూ.500కోట్లు కేటాయించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతుల తెలిపారు.

# రాష్ట్రస్థాయి జోడో పోటీలకు ఎంపిక

**మోత్కూరు, ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా జూడో అసోసియేషన్ ఆధ్వర్యంలో మోత్కూరు సాయిచైతన్య ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఆవరణలో నిర్వహించిన జూడో పోటీలలో రాష్ట్ర స్థాయి జూడో పోటీలకు ఎంపికైనట్లు జిల్లా జూడో కార్యదర్శి టి.బాలరాజు తెలిపారు. పోటీలను జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ డా.లక్ష్మీనరసింహారెడ్డి, సాయిచైతన్య ఇంగ్లీష్‌మీడియం ప్రిన్సిపల్ బి.రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ .. క్రమశిక్షణ శారీరథారుద్యం, ఆత్మరక్షణ జూడో నేర్చుకోవడం వలన కలుగుతుందని, మన ప్రాంతానికి చెందిన జూడో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి యానల దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ చేతరాసి అంజయ్య, అన్నపు వెంకట్, సీనియర్ విద్యార్థులు కే.సోమరాజు, కనుకు రాజు, రమేష్, శివాణి పాల్గొన్నారు. జూనియర్ విభాగంలో 30 కేజీలో ఓ వైష్ణవి ప్రథమ స్థానం, 32 కేజీలలో జే.నవ్య ప్రథమ స్థానం, 36 కేజీల కే.సిరిచందన ప్రథమ స్థానం, ఎం.సిరివెన్నెల ద్వితీయ స్థానం, 40 కేజీల్లో ఏ.ధనుష్య ప్రథమ స్థానం, బాలుర విభాగంలో 30 కేజీల్లో కే.మోషగ్న



ప్రథమ స్థానం, అఖిల్‌తేజ ద్వితీయస్థానం, 40 కేజీల్లో ఎం.ఇషాన్ ప్రథమ స్థానం, బి.రాజుకిరణ్ ద్వితీయ స్థానం, 45 కేజీల్లో కే.సాయిగణేష్ ప్రథమ స్థానం, కే.కార్తిక్ ద్వితీయ స్థానం, 50 కేజీల్లో జైశివకుమార్ ప్రథమ స్థానం, 55 కేజీల్లో జే.జశ్వంత్ ప్రథమ స్థానం, 60 కేజీల్లో యూ.మచ్చగిరి ప్రథమ స్థానం, 73 కేజీల్లో కే.సాయికృష్ణ ప్రథమ స్థానం సాధించిన వారు ఈ నెల 7,8 తేదీలలో కరీంనగర్ జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి జూడో పోటీలలో పాల్గొంటారని, జూడో కోచ్ అన్నెపు వెంకట్ తెలిపారు.

## విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయండి

**గుండాల ప్రభాతవార్త:**

ఈనెల 12న ఆదివారం గుండాల మండల కేంద్రంలోని తెలంగాన మోడల్ స్కూల్ జరగబోయే 10వ తరగతి విద్యార్థుల జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బుర్రు అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏప్రిల్‌లో జరగబోయే 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షలు అంటే భయాందోళనలకు గురికాకుండా భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులకు జిల్లా స్థాయి టాలెంట్ నిర్వహింస్తున్నామన్నారు. విద్యార్థులు రానున్న రోజుల్లో మంచి ప్రాధాన్యత కనపర్చి విద్యార్థులు మంచి



భవిష్యత్తును అవరోధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు సతీష్, సైదులు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం చేసిన జైశ్రీరామ్ ఫౌండేషన్

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట గ్రామంలో ఇటీవలే మరణించిన పొట్టబతిని బలమని కుటుంబానికి సోమవారం జైశ్రీరామ్ ఫౌండేషన్ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం చేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఊట్కూరి అశోక్, చెలమనపల్లి లక్ష్మన్, చింతల కోటయ్య, చిగుళ్ల బిరయ్య, ఎక్కలదేవి శ్రీహరి, కోయ ఉపేందర్, బిర్రు సురేష్, సదబోయిన శంకర్, కొన్నే విజయ్, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ గణతంత్ర పెరేడ్ వెళ్లిన వ్యక్తికి సన్మానం

**రాజాపేట ప్రభాతవార్త:**

జైభీం ఆదర్శ యూత్ అసోసియేషన్ పాముకుంట వారి ఆధ్వర్యంలో సోమవారం రఘుపతి మధు ఎన్‌సిసిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జనవరి 26 గణతంత్ర దినోత్సవ పెరేడ్‌కు వెళ్లి విజయవంతంగా పూర్తి చేసుకుని స్వగ్రామానికి వచ్చిన మధును జై భీం ఆదర్శ యూత్ అసోసియెషన్ పాముకుంట వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అధ్యక్షుడు వెంకటాపురం అశోక్ మాట్లాడుతూ.. మధు ఇంకా అనేక ఉన్నత శిఖరాలకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జైభీం ఆదర్శయూత్ అసోసియెషన్ అధ్యక్షుడు వెంకటాపురం అశోక్, విన్సెట్ సైమన్, విల్సేన్ సైమన్, రఘుపతి మోజేష్, పట్నం రాజు, వెంకటాపురం సందీప్, రాణి, ప్రవీణ్, అజయ్, జెశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

## స్వామి వారి సేవలో నిజామాబాద్ డెంటల్ డాక్టర్లు

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**

యాదాద్రి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారిని సోమవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంకు చెందిన డెంటల్ స్పెషలిస్ట్ వైద్యులు దంపతులు విష్ణువర్ధన్‌రెడ్డి స్వాతిలు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఇందూరు ఆసుపత్రికి చెందిన వీరు ప్రధాన ఆలయంలో పూజలు చేసి స్వయంభువుల దర్శనం చేసుకున్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేశారు. శ్రీ స్వామి వారి లడ్డూ ప్రసాదం అర్చకులు అందజేశారు. శివాలయంలో దర్శనం చేసుకున్నారు.

## టెస్కాబ్ వైస్ చైర్మన్‌కు ఆహ్వానం

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



కైలాసపురం కాచారం 26వ వార్షికోత్సావము సందర్భంగా శివ పార్వతుల కళ్యాణం ఆహ్వాన పత్రికను డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి సోమవారం డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి అంజయ్యస్వామికి డాక్టరేట్ వచ్చినందుకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఎసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి, కాచారం సర్పంచ్ కోండం అరుణ, అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు, కౌడ మహేందర్, గుండ్లపల్లి లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ స్వామివారిని దర్శించుకున్న బాసర ఈవో విజయరామారావు



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త**

యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారిని బాసర ఈవో విజయరామారావు కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఆలయంలో అష్టోత్తర స్వర్ణ పుష్పార్చన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు చేశారు.

# అడుగడుగునా నేతలకు అపూర్వ స్వాగతం

గుండాల ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ రథసారధి రేవంత్‌రెడ్డి పిలుపుమేరకు స్థానిక ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు ఆలేరు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య నిర్వహించిన పాదయాత్రకు ప్రజల నుంచి వీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను పలువురు నేతలు వివరించడంతో స్థానికుల నుంచి సానుకూల స్పందన లభించింది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా తీర్పు నివ్వాలని పిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, పిసిసి సభ్యులు మండల ఆండెం సంజీవరెడ్డి చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు గ్రామదేవతలకు కొబ్బరికాయల





కొట్టి ఆశీస్సులు లభించాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈరసరపు యాదగిరిగౌడ్, పిఏసీఎస్ చైర్మన్ లింగాల బిక్షం, వైస్ చైర్మన్ పి.యాదలక్ష్మి, ఆత్మకూరు ఎంపీపీ తండ సత్తమ్మ, ఆలేరు ఎంపీపీ అశోక్, యాదగిరిగుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం, ఆత్మకూర్ జెడ్పిటిసి కె.నరేంద్రగుప్తా, మాజీ ఎంపీపీ నునేముంతల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటీసీ కోల్కొండ యాదగిరి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమ్మరకుంట్ల రాజారత్నం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నగాని నారాయణ గౌడ్, నాయకులు సూదగని రామచంద్రయ్య, పొడిశెట్టి వెంకన్న, ఏలూరి రాంరెడ్డి, యాస లక్ష్మారెడ్డి, కానుగు బాలరాజు గౌడ్, కోర్న నరేష్, కెమిడి అనిత రవికుమార్, సంగి అలివేలు వెంకట్రాది, పొన్నగాని అంజయ్య, జక్కుల రాములు, గోపాల్ దాసుయాదగిరి, గోపాల్ దాసు రాములు, సూదగాని రామచంద్రయ్య, చంద్రగిరి రాజు, జోగి శ్రీశైలం, మచ్చ నాగిరెడ్డి, ఆకుల ఆంజనేయులు, మల్లే పోయిన రమేష్, బందెల ప్రమోద్, బొడ్డు ఆంజనేయులు, గొట్టే పరమేష్, చిప్పలపల్లి సోమన్న, జక్కుల లింగస్వామి, కారుపోతుల లింగుస్వామి, చుంచు ఆంజనేయులు, గుడెపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జ్ కమీషన్‌లను తొలగించి రెగ్యులర్ కమిషనర్‌లను నియమించండి

మోత్కూరు, ప్రభాతవార్త :

మోత్కూరు మున్సిపాలిటీ ఇంచార్జ్ కమీషనర్‌ను తొలగించి రెగ్యులర్‌ను కమిషనర్‌ను నియమించాలని సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు అఖిలపక్షం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం మోత్కూరులో విలేకర్లతో మాట్లాడుతూ .. మోత్కూరు మున్సిపాలిటీకి రెగ్యులర్ కమిషనర్ లేక ప్రభుత్వ భూమిలో అక్రమంగా ఇంటి నిర్మాణాలు నిర్మిస్తున్నా అభివృద్ధికి సంపూర్ణంగా ఇంచార్జ్ కమిషనర్ సహకరించడం లేదని, తక్షణమే రెగ్యులర్ కమిషన్‌ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. పలు సమస్యలపై పట్టణ ప్రజలు అవగాహన లేక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని మున్సిపల్ చట్టంపై సరైన అవగాహన లేక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నందున రెగ్యులర్ కమిషనర్‌ను నియమించాలని వారు డిమాండ్ చేశారు. రెగ్యులర్ కమిషనర్‌ను తక్షణమే నియమించకుంటే రాస్తారోకో కార్యక్రమాన్ని



నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ విద్యార్థి యువజన సంఘం అధ్యక్షులు గడ్డం నర్సింహా, అఖిలపక్ష నాయకులు అవిశెట్టి అవినిమల్లు, బయ్యని రాజు, రాము, తదితరులు పాల్గొన్నారు

## యోగా పోటీలో మొదటి బహమతి సాధించినగాయత్రి పాఠశాల విద్యార్థి

వలిగొండ ప్రభాతవార్త:



ఆది యోగా పరమెశ్వర ఫౌండేషన్ సమక్షంలో క్యాన్సర్ అవగాహన సదస్సు ఈనెల 5న హైదరాబాద్ కూకట్‌పల్లిలో యోగా పోటీలు నిర్వహించగా వలిగొండ గాయత్రి ఆంగ్ల మధ్యమ పాఠశాల విద్యార్థి రాదారపు లోకేష్ రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించగా యోగా రాష్ట్ర అధ్యక్షులు తుల్ల పరమానంద్ బాహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అయూర్వెదిక్ ప్రొఫెసర్ రవికిషోర్, మోగా జిల్లా అధ్యక్షులు, డాక్టర్ రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని భాజపా మండల దళిత మోర్చా అధ్యక్షుడు ఏర్పుల లింగస్వామి తల్లి అనారోగ్యంతో అకాల మరణం చెందగా సమాచారం తెలుసుకున్న భాజపా నకిరేకల్ నియోజకవర్గ నాయకులు చేపూరి రవీందర్ ఆమె మరణానికి చింతిస్తూ వారి పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన వంతు సహకారంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులు అర్పించిన వారిలో నియ్జోకవర్గ కన్వీనర్ మైల నర్సింహ్మా, అధ్యక్షుడు కొరివి శంకర్, రాష్ట్ర దళిత మోర్చా కార్యవర్గ సభ్యులు మాస పాల్గొన్నారు.

## ప్రజలకు మెగురైన సేవలందించాలి

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



మండలంలోని ప్రజలకు అవసరమైన అన్ని విషయాలలో మెరుగైన సేవలందించి అర్హులకు సంక్షేమ పథకాల లబ్ది చేకూరేలా చూడాలని సమాచార హక్కు ప్రజావేగుల న్యాయ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎండి.షబ్బీర్ హుస్సేన్ మండల నూతన తహశిల్దార్‌ను కోరారు. అద్దంకి శ్రీశైలచారి, జాన్ మహ్మద్, అహ్మద్ పటేల్, పులిజాల రమేశ్, యాసిన్ ఖాన్, గర్దాసు వెంకటేశ్వర్లు, యాదగిరి, మాలిక్ ఫైసల్ పాల్గొన్నారు.

## జాతరలో ప్రత్యేక పూజలు చేసిన గుమ్మల మోహన్‌రెడ్డి



నల్లగొండ పట్టణంలో మర్రిగూడ గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర సందర్భంగా స్వామివారికి గుమ్మల మోహన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాదవుల కులదైవమైన గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దగొల్ల సుకరబోయిన పెద్దలు యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకలు మదుయాదవ్, లింగయ్య యాదవ్, వెంకన్నయాదవ్, నీష్ యాదవ్, వెంకన్నయాదవ్, మహేందర్‌యాదవ్, గురిజ వెంకన్న,గణేష్ యాదవ్, పాల్గొన్నారు.

## రఘునాథపురంలో సీఎం ఫోటోకు పాలాభిషేకం

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రుణమాఫీ చేయడం పట్ల హర్శిస్తు రాజాపేట మండలంలోని రఘునాథపురంలోని సోమవారం సీఎం కేసీఆర్ ఫ్లెక్సీ క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామిండ్ల నరేందర్, రఘునాథపురం గ్రామం రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు రాసూరి నర్సయ్య, వడ్లకొండ రమేష్, రాసూరి యాదగిరి, కుందనపెల్లి పోచయ్య, శాఖ అధ్యక్షుడు కొండం రాజు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలిపిన దూసరి శ్రీను

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రజారంజక బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్యశాఖ మంత్రి, హరీష్‌రావుకు అసెంబ్లీలో కలిసి టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీను పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీరామకృష్ణ సాయి మందిరంలో సామూహిక జప యజ్ఞం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండల కేంద్రంలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో



సోమవారం సాయంత్రం సామూహికంగా హరేరామ నామ జప యజ్ఞాన్ని నిర్వహించారు. మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశీస్సులతో అదరాసు శ్రీధరశర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ నంగునూరు రాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా యువకులు, మహిళలు, పిల్లలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ప్రసాదదాత నంగునూరు సత్యనారాయణ జగదాంట కుటుంబ సభ్యులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## మోత్కూరు పోలీసు వాహనం బోల్తా

మోత్కూరు, ప్రభాతవార్త :




భువనగిరి వెళ్ళి వస్తుండగా రాజన్నగూడెం స్టేజీ వద్ద సోమవారం చెట్లలోకి దూసుకువెళ్ళి బోల్తా పడడంతో వాహనంలో ఉన్న పోలీసు సిబ్బందిని స్వల్ప గాయాలు అయ్యాయి. గాయాలైన పోలీసులను 108లో భువనగిరి ఆసుపత్రికి తరలించారు.

# మాఊరి పాఠశాల సార్లను బదిలీ చేయొద్దు



లక్ష్మి, వరమ్మ, శావమ్మ, విమల, నాగలక్ష్మి, మంగమ్మ, శారద తదితరులు ఉన్నారు.

***తిరుమలగిరి సాగర్, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త:***

మాఊరి పాఠశాల సార్లను బదిలీ చేయొద్దని శిల్గాపూర్ గ్రామస్థులు కోరారు. సోమవారం తిరుమలగిరి సాగర్ మండల పరిధిలోని శిల్గాపూర్ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులను బదిలీ చేయొద్దని జిల్లా కలెక్టర్‌కు అ గ్రామస్థులు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల సర్వీసు 8 సంవత్సరాలు పూర్తి కావడంతో తెలంగాణ ప్రభుత్వం అ పాఠశాల ఉపాధ్యాయులను బదిలీ చేస్తున్నారు. దీంతో గ్రామస్థులు మాట్లాడుతూ ఇక్కడి ఉపాధ్యాయులు అంకితభావంతో పని చేస్తున్నారని, విద్యార్థులకు మంచి భవిష్యత్‌ను అందిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సెలవు దినాల్లో కూడా పని చేస్తూ విద్యార్థులకు మంచి భవిష్యత్ అందిస్తున్నారని, వారి వలనే పాఠశాల బాగా అభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తుడుం రమణ, ముత్తయ్య, ఎస్ఎంసీ ఛైర్‌పర్సన్ లలిత, వెంకన్న, గ్రామస్థులు కట్టెబోయిన అనిల్‌కుమార్, పెద్దిరాజు, వెంకన్న, కృష్ణ, ఖలీల్, సత్యనారాయణ, కల్పన,

## వైభవంగా గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర

### సంప్రదాయ డోలు వాయించిన ఛైర్మన్ సైదిరెడ్డి

*నల్లగొండ టౌన్ ప్రభాతవార్త*



నల్గొండ పట్టణంలో మర్రిగైడ గొల్ల గట్టు లింగమంతుల స్వామి జాతర సోమవారం వైభవంగా మున్సిపల్ ఛైర్మన్ మందడి సైదిరెడ్డి ప్రరంభించి డోలు వాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల కులదైవమైన గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలను కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ ఆబక నరసింహ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పిల్లి రామరాజు యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల యాదయ్య యాదవ్‌లు గొల్ల గట్టు లింగమంతుల స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్, ఊట్కూరు వెంకట్ రెడ్డి, మర్రిగూడ గొల్లగట్టు శ్రీ లింగమంతుల స్వామి జాతర అధ్యక్షుడు మర్రి సత్తయ్య యాదవ్, ఉపాధ్యక్షుడు దొండ మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బుర్ర యాదయ్య యాదవ్, సహాయ కార్యదర్శి దుబ ఆబక నగేష్ యాదవ్, కోశాధికారి కడారి యాదయ్య యాదవ్, ప్రచార కార్యదర్శి కె.శంకర్ యాదవ్, నాయకులు రాములు యాదవ్, మాధవ్ యాదవ్, సుధాకర్ యాదవ్, మహేశ్ యాదవ్, వెంకన్నయాదవ్, పెద్ద గొల్ల సుంకర బోయిన పెద్దలు యాదవ్, సరేగ్లు, బూర రామచంద్రయ్య యాదవ్, నాగార్జున్ రెడ్డి, మొండే చంద్రశేఖర్ రెడ్డి, వివేక్ రెడ్డి, పద్మ, కిరణ్, సత్యనారాయణ తదితరు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలతో మమేకంగా సేవలందించండి

*నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త*



మండలంలోని ప్రజలతో మమేకమై శాంతి భద్రతలను కాపాడుతూ అందరికీ అండగా నిలిచి దుష్ట శక్తులను అరికట్టాలని సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవా సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి.షబ్బీర్ హుస్సేన్ మరియు సభ్యులు కోరారు. నార్కట్‌పల్లి నూనత ఏఎస్సైగా బాధ్యతలను చేపట్టిన సర్ఫరాజ్ ఖాన్ మరియు హెడ్ కానిస్టేబుల్ ఎం.నర్సిరెడ్డిలను సమాచార హక్కు ప్రజా వేగుల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నికిరేకల్ గౌరవ సలహాదారు అహ్మద్ పటేల్, నియోజకవర్గ అధ్యక్షులు పులిజాల రమేశ్, రాష్ట్ర కోశాధికారి అద్దంకి శ్రీశైలచారి, జిల్లా సభ్యులు జాన్ మహ్మద్, మండల సలహాదారు యాసిన్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ గర్దాస్ వెంకటేశ్వర్లు, మండల సెక్రటరి ఉప్పరి యాదగిరి, సభ్యులు మాలిక్ ఫైసల్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కుట్రలనుండి ఎల్ఐసిపి కాపాడుకుందాం..

*నల్లగొండ టౌన్ ప్రభాతవార్త*




కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎల్ఐసి సంస్థను కార్పొరేట్ శక్తులకు అమ్మే కుట్రను తిప్పి కొడుతూ పోరాటాల ద్వారానే ఎల్ఐసిని కాపాడుకుందామని టిపిసిసి ఉపాధ్యక్షులు డా॥చెరుకు సుధాకర్ పేర్కొన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని ఎల్ఐసి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద కుంభకోణానికి కారకుడైన అదాని కంపెనీకి ఎల్ఐసి ని కట్టబెట్టడాన్ని బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు తండు సైదులు గౌడ్ మాట్లాడుతూ ఎల్ఐసి ని ప్రజలు కూడబెట్టిన సోమ్ముని ఆదానీ, అంబానీ కంపెనీలకు అప్పగించాలని బిజెపి రాష్ట్ర దేశ ప్రధాని చూడడం చాలా దురదృష్టకరం అది ప్రజల సొమ్ముతో ఏర్పాటు చేసుకున్న సంస్థ, దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రపజల పైన ఉన్నది కాబట్టి జాతీయ కాంగ్రెస్ ఆదేశాల మేరకు ప్రపంచంలో అతి పెద్ద ఆర్థిక కుంభకోణంలో పాత్ర ఉన్నటువంటి అదాని కంపెనీలకు ఎల్ఐసి కంపెనీని అప్పగించాలని కేంద్ర ప్రభుత్వం చూడడం చాలా దురదృష్టకరం... ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నల్గొండ నియోజకవర్గ నాయకులు ఎంపిటిసి మట్టయ్య, మాజి సర్పంచ్ కుక్కల సాలయ్య, కాంగ్రెస్ నాయకులు నర్సింగ్ , మురళి, కనగల్లు కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ వైస్ ప్రెసిడెంట్ గౌని నరేష్, బత్తుల సోమరాజు, నల్గొండ డైరెక్టర్ సైదులు, గుండు సంతోష్, విజయ్ , రాజు, నందు, మొహమ్మద్ అలీ, మునుగోటి యాదయ్య, కేశవులు, చెరుపల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలు పరిష్కరించకుంటే ఉధ్యమం చేపడతాం

### .జర్పుల కళ్యాణ్ నాయక్



***చింతపల్లి,6ఫిబ్రవరి,ప్రభాతవార్త:***

అప్రకటిత విద్యుత్ కోతలు, అధికబిల్లుల నియంత్రణ, తదితర విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు శివర్ల రమేష్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జ్ కళ్యాణ్ నాయక్ విచ్చేసి సంఘీభావం తెలిపి మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో లోవోల్టేజి విద్యుత్ సమస్య తీవ్రంగా ఉందని, పలుమార్లు విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటకీ పట్టించుకోవడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. రైతులేనిదే రాజ్యం లేదనే సత్యాన్ని మరిచి రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో నరేంద్రమోడి ప్రభుత్వం రైతుల పక్షాన ఉండి రైతులకు పెద్ద పీటవేసేవిదంగా సంక్షేమ పథకాలు కొనసాగిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ మాత్రం రైతుల ఆత్మహత్యలకు కారణమవుతున్నారని అన్నారు. మండలంలోని సంబందిత విద్యుత్ అధికారులు ఇప్పటికైనా మేల్కొని విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని, లేనిఎడల బిజెపి ఆధ్వర్యంలో ఉధృతంగా ఉధ్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ రాస్తారోకోలో బిజెపి దేవరకొండ అసెంబ్లీ కన్వీనర్ ఎ.టి.కృష్ణ, పోలేపల్లి సర్పంచ్ బ్రహ్మాచారి, కుర్మపల్లి ఎంపిటిసి అనిత, జిల్లా కార్యవర్గ సభ్యులు గోపిడి అనిల్‌రెడ్డి, సముద్రాల నగేష్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్, ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు ఘదరి జంగయ్య, ఎస్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షులు సంతోష్‌నాయక్, మండల ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్‌యాదవ్, ఎస్టీసెల్ అసెంబ్లీ కన్వీనర్ సుమన్ నాయక్, బిజెవైఎం అసెంబ్లీ కో కన్వీనర్ గొడ్డటి మదు, కొంక మురళి, మహేష్, మహేందర్, మోర్చల అధ్యక్షులు ఏర్పుల యాదగిరి, వడ్లకొండ వెంకటేష్, శేషు, శక్తి కేంద్ర ఇన్చార్జులు బూత్ అధ్యక్షులు , కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులకు మొండి చేయి చూపిన బడ్జెట్ -నెల్లికంటి సత్యం

### సిపిఐ జిల్లా కార్యదర్శి

*నల్లగొండ టౌన్ ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు నిరుద్యోగ భృతికి సరైన నిధులు కేటాయించకుండా మొండిచేయి చూపిందని సీపిఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం విమర్శించారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న బ్రాహ్మణ వెల్లెంల ప్రాజెక్టు, ఎస్ఎల్‌బిసి , డిండి ఎత్తిపోతుల పధకానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించకుండా జిల్లాకు తీవ్ర అన్యాయం చేసింది అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగభృతికి కూడా నిధులు కేటాయించకపోవడం దారుణం అన్నారు. సొంత స్థలము ఉన్న వారికి ఇంటి నిర్మాణం కోసం బడ్జెట్‌లో లబ్దిదారులకు మూడు లక్షలకు బదులు ఐదు లక్షలు కేటాయిస్తే ఉపయోమేముండేది అన్నారు. రైతులకు వ్యవసాయ యాంత్రీకరణకు బడ్జెట్‌లో ఊసే లేదని విమర్శించారు.

## పజా ఆమోదయోగ్యమైన బడ్జెట్ పట్ల హర్షం వ్యక్తం చేసిన బిఆర్ఎస్వీ నాయకులు

***కేతేపల్లి,6ఫిబ్రవరి, ప్రభాతవార్త:***

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్ 2,90,396 కోట్లు ప్రవేశపెట్టడం పట్ల టిఎన్‌సిఆర్‌సి రాష్ట్ర వైస్ ఛైర్మన్ , బిఆర్ఎస్వీ నాయకులు యుంగలి గోపి గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బడ్జెట్ అన్ని వర్గాల సంక్షేమంతోపాటు విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాలకు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచిందని అన్నారు. దేశానికి రోల్ మోడల్‌గా ఇనలుస్తూ మహిళలు ఆర్థికంగా మరింత ప్రగతిని సాధించేందుకు బడ్జెట్‌లో పెద్దపీట వేయడం సంతోషకరమని, ధళితులు, మైనార్టీల భద్రత సంక్షేమం , అభ్యున్నతికై ముఖ్యమంత్రి కెసిఆర్ అంకిత భావంతో ముందుకు వెళుతున్నారని, అందుకు ఈ బడ్జెట్ నిదర్శనమని అన్నారు.

# ఇచ్చిన హామిలు నెరవేర్చాలి

**కొండమల్లేపల్లి,6ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామిలు నెరవేర్చాలని సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు నారి అయిలయ్య డిమాండ్ చేశారు. ఇండ్లు , ఇండ్ల స్థలాలు,డబుల్ బెడ్‌రూం ఇండ్ల సాధన కోసం నెల9 హైద్రాబాద్ ఇందిరా పార్కు వద్ద జరిగే ధర్నాలో పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సోమవారం మల్లేపల్లిలోని పాల కేంద్రంలో సిపిఎం మండల కార్యదర్శుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అధికారంలోకి వచ్చిన 9సంవత్సరాల అవుతున్నా పేదలకు ఇచ్చిన హామీలు నేటికి అమలు చేయలేదని, అన్నారు.గత ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను అభివృద్ధి పేరుతో ఇతర అవసరాలకు అనేక గ్రామాలలో తిరిగి తీసుకోవడం జరిగిందని ,వెంటనే పేదలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.గత 6నెలలుగా శాంతియుతంగా ఆంధోళనలు నిర్వహిస్తున్న పేదలకు పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మాణం చేపట్టాలని,అదేవిదంగా సొంత ఇండ్లు లేనివారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలని అన్నారు. ఈ డిమాండ్‌ల



సాధనకోసం ఫిబ్రవరి 9న హైద్రాబాద్‌లో జరిగే మహాధర్నాలో లబ్ధిదారులంతా భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా కమిటి సభ్యులు కంబాలపల్లి ఆనంద్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దేవరకొండ, చింతపల్లి,పిఏ పల్లి, మల్లేపల్లి మండల పార్టీ కార్యదంర్శులు, నల్లా వెంకటయ్య, ఉడుగుండ్ల రాములు, పెరిక విజయ్‌కుమార్, లక్ష్మణ్ నాయక్, సత్యనారాయణ చారి, ఎండి రహీం,తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర

## .సంప్రదాయ డోలు వాయించిన చైర్మన్ సైదిరెడ్డి

**నల్లగొండ అర్బన్,6ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

నల్లగొండ పట్టణంలోని మర్రిగూడ గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర సోమవారం వైభవంగా జరిగింది.మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ప్రారంభించి సంప్రదాయ డోలు వాయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల కుల దైవమైన గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర ప్రతి సంవత్సరం ఎంతో వైభవంగా నిర్వహిస్తారని తెలిపారు.జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా



మున్సిపాలిటి ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు.అంతకుముందు బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పిల్లి



రామరాజుయాదవ్,యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల యాదయ్య యాదవ్‌లు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీనివాస్,ఊట్కూరు వెంకట్‌రెడ్డి, మర్రిగూడ గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర అధ్యక్షులు మర్రి సత్తయ్య యాదవ్,ఉపాధ్యక్షులు దొండ మల్లేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బుర్ర యాదయ్య యావ్, సహాయ కార్యదర్శి దుబ్బాక నగేష్ యాదవ్, కోశాధికారి కడారి యాదయ్య యాదవ్ ప్రచార కార్యదర్శి కె.శంకర్ యాదవ్,నాయకులు రాములుయాదవ్, మాదవ్ యాదవ్,సుదాకర్‌యాదవ్,మహేష్ యాదవ్,బూర రామచంద్రయ్య యాదవ్, నాగార్జునరెడ్డి, మెండె చంద్రశేఖర్‌రెడ్డి, వివేక్‌రెడ్డి, పద్మ, కిరణ్, సత్యనారాయణ,తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. జాతరలో ప్రత్యేకపూజలు నిర్వహించిన దుబ్బాక నల్లగొండ పట్టణంలో మర్రిగూడ గొల్లగట్టు లింగమంతుల స్వామి జాతర సోమవారం ప్రారంభమయ్యింది.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దుబ్బాక నరసింహారెడ్డి, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి

## ... ధర్నాకు తరలివెళ్లిన అంగన్వాడిలు

**కొండమల్లేపల్లి,6ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులగా గుర్తించాలని,వేతనాలు పెంచాలని,తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏఐటియుసి ఆధ్వర్యంలో సోమవారం హైద్రాబాద్‌లో జరిగిన ధర్నాకు కొండమల్లేపల్లి నుండి అంగన్వాడి టీచర్లు,ఆయాలు పెద్ద ఎత్తున తరలి వెళినట్లు ఏఐటియుసి అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్సర్స్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు కోట్ల పేర్కొన్నారు.అంగన్వాడి టీచర్లపై రోజురోజుకు పనిభారం పెరుగుతుందని, పెరుగుతున్నధరలకు అనుగుణంగా వేతనాలు పెరగటంలేదని ఆమె ఆవేధన వ్యక్తం చేశారు.గత 40 సంవత్సరాలుగా ఐసిడిఎస్‌లో పనిచేస్తున్నా పర్మినెంట్‌కు నోచుకోకుండా వెట్టిచాకిరి చేస్తున్నారని అన్నారు. తక్షణమే కనీస వేతనం 26వేలు,గ్యాస్ బిల్లు, గత కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న టిఏ,డిఏ బిల్లులను వెంకటనే ఇవ్వలని



వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగాన్వడీల సమస్యలు పరిష్కరించకపోతే రాబోయే కాలంలో ఆంధోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎన్.విజయ, పద్మ,అరుంధతి, నిర్మల,జ్యోతి, అంజలి, విజయలక్ష్మి, భారతమ్మ,అనురాధ, కవిత,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

**కేతేపల్లి,6ఫిబ్రవరి, ప్రభాతవార్త:**

అర్హులైన పేదలందరికి ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన వెంకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం బండపాలెం గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు ఇండ్ల స్థలాలు,,ఇండ్లు లేకపోవడంతో చేసిన కష్టం అద్దెలకే సరపోతున్నాయని ఆవేధన చెందారు. రాష్ట్ర వ్యాప్తంగా గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పేదలు శాంతియుతంగా, ఆందధోళన చేస్తున్నవారికి ఇ ండ్ల పట్టాలు ఇచ్చి ఇండ్ల నిర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ధరఖాస్తు చేసుకున్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామిలను వెంటనే



నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి లూర్థు,మారయ్య, మండల అధ్యక్ష కార్యదర్శులు ఆదిమల్ల నాగయ్య, చెవుగోని నాగయ్య, నాయకులుమల్లయ్య శ్రీరాములు, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# ఆశా డే కార్యక్రమం

**చింతపల్లి 6,ఫిబ్రవరి,ప్రభాతవార్త:**



బిపి, షుగర్ వ్యాదిగ్రస్తులను గుర్తించి ఎన్‌సిడి కిట్స్ అందజేయాలని చింతపల్లిమండల ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి శ్రీదేవి అన్నారు. సోమవారం పిహెచ్‌సిలో ఆశాడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శరీరభాగాల్లో కళ్లు ప్రధానమైనవని,వాటిని జాగ్రత్తగా చూసుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రెండవ విడత కంటివెలుగు శిభిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ,గడపగడపకు వెళ్లి ఆశా వర్కర్లు కంటివెలుగు శిభిరాలపై అవగాహన కలిగించాలని,150మందికి తగ్గకుండా ఆహ్వాన పత్రికలు అందించి కంటివెలుగు శిభిరాలకు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిదంగా గ్రామాలలో గర్భిణి స్త్రీలను గుర్తించి వారికి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగేలా చూసుకోవాలని అన్నారు. టిబి లక్షణాలు ఉన్నవారిని గుర్తించి పిహెచ్‌సిలో పరీక్షలు చేయించాలని, బిపి షుగర్ వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి నెలకు సరిపడా ఎన్‌సిడి కిట్స్అందజేయాలని ఆశావర్కర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ విజయ ,ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమకు తగ్గ వేతనం చెల్లించాలి

## .... టిఎన్‌జివో మండల అధ్యక్షురాలు నవ్య

**చింతపల్లి 6,ఫిబ్రవరి,ప్రభాతవార్త:**

ఆశావర్కర్ల డిమాండ్‌లను పరిష్కరించాలని టిఎన్‌జివోస్ మండల



అధ్యక్షురాలు నవ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ప్రతి రోజు ఇంటింటికి తిరుగుతూ వైద్యసేవలు నిర్వహిస్తున్న ఆశవర్కర్లకు ప్రభుత్వం ఇప్పటివరకుకనీసవేతనం అమలు చేయలేదని , దీనికి తోడు కంటివెలుగు కార్యక్రమం, ఆన్‌లైన్ పనిభారం వంటివాటితో ఇబ్బందులకు గురవుతున్నారని , చాలీచాలని జీతాలతో జీవితాన్ని నెట్టుకొస్తున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని కోరారు. అదేవిదంగా ఐడికార్డులు, బస్సుల్లో ఉచిత ప్రయాణం, పర్మినెంట్, ప్రోత్సహకాలు తదితర సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# నేడు లబ్దిదారులకు చెక్కుల పంపిణీ

**చిట్యాల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త**

పట్టణంలోని ఎంఎన్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో మంగళవారం జరిగే కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్, కళా ్యణలక్ష్మి చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమె ్మల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చెక్కులను పంపిణీ చేస్తారని తెలిపారు. పార్టీలో వివిధ హోదాలో ఉన్న నాయకులు, లబ్దిదారులు తప్పనిసరిగా హాజరు కావాలని మున్సిపల్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి జిట్టా చంద్రకాంత్‌లు ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ యువతను నిరాశపర్చిన బడ్జెట్

చిట్యాల, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

నేడు తెలంగాణ అసెంబ్లీలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ యువతకు తీవ్ర అన్యాయం జరిగిందని, ఎన్నో ఆకాంక్షలతో ఎదురుచూస్తున్న యువతకు నిరాశే మిగిలిందని, ఈ బడ్జెట్ నిరాశాజనక బడ్జెట్ అని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్‌కె షరీఫ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన ఎన్నికల మునిఫెస్టోలో నిరుద్యోగులకు ఉపాధి పొందే వరకు నిరుద్యోగ భృతి ఇస్తామని వాగ్దానం చేశారని, ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ ఆ వాగ్దాన హామీ అమలుకు నోచుకోలేదని విమర్శించారు. నేడు ప్రకటించిన బడ్జెట్‌లో యువతకు ఎండమావేనని వారు ఉద్ఘాటించారు. అదే విధంగా వైద్య రంగాన్ని పూర్తి స్థాయిలో విస్మరించారని, ప్రతి మండల కేంద్రానికి 50 పడకల ఆసుపత్రికి బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, విద్యారంగానికి రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 30 శాతం నిధులను కేటాయింపులు లేకపోవడం శోచనీయమన్నారు. ఉపాధి ప్రదకశ్రేని పెంచే ప్రభుత్వ రంగ సంస్థల స్థాపనకు బడ్జెట్‌లో కేటాయింపులు లేవని, దీని కారణంగా యువతకు మెరుగైన ఉద్యోగ అవకాశాలు ఉండవని వారు అన్నారు. ప్రతి బడ్జెట్‌లో అన్ని రంగాలకు కేటాయింపులు జరుగుతున్నా, నిధులు మంజూరు చేయడంలో మాత్రం శూన్యమని వారు ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాలంలో విడుదల చేసిన ఉద్యోగ నోటిఫికేషన్‌లలో ఉద్యోగ పోస్టులను పారదర్శకంగా ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బడ్జెట్‌లో సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయం

మునగాల, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం హర్షణీయమని సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ అన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు న్యాయం కలిగేలా బడ్జెట్ కేటాయింపులు చేపట్టడం సంతోషించదగ్గ విషయమన్నారు. రైతు రుణమాఫీ, విద్య, వైద్యం, రోడ్లు భవనాలు, గ్రామపంచాయితీలు, పరిశ్రమలు, రైతుబంధు, రైతుభీమా వంటి అన్ని సంక్షేమ పథకాలకు కేటాయింపులు జరిపేలా బాహుబలి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చేలా కృషి చేయాలన్నారు.

## తోటి విద్యార్థుల ఆర్థిక సహాయం

అనంతగిరి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని ఖానాపురం గ్రామానికి చెందిన రెడ్డిబోయిన లింగయ్య రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. వైద్యులు ఆపరేషన్ చేయడంతో ఇంటి వద్దనే ఉంటున్నారు. తన ఆర్థిక పరిస్థితిని గమనించి 1995–2001 బ్యాచ్ అనంతగిరిలో చదువుకున్న తన తోటి విద్యార్థులు మానవతా దృక్పథంతో తన మిత్రుని కష్టం చూసి ఆర్థిక అవసరాల కోసం సోమవారం రూ. 14,500 నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. తమ మిత్రుడు త్వరగా కోలుకోవాలని ఈ సందర్భంగా ఆయనకు ధైర్యం చెప్పారు. ఇటువంటి మంచి కార్యక్రమానికి సహకరించిన మిత్రులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొలిచలం శ్రీనివాసరావు, శంకర్, కృష్ణ, కిషన్, రాంబాబు, నరసింహారావు, వీరలక్ష్మి, ఝాన్సీ, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి యోగా

నడిగూడెం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

మండలంలోని వల్లాపురం శ్రీ బాలకోటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం యోగాపై శిక్షణ ఇచ్చారు. ప్రముఖ యోగా గురువు చుక్కా మధు యోగా ప్రాధాన్యతను తెలియజేశారు. సంపూర్ణ ఆరోగ్యానికి యోగా అవసరమన్నారు. ప్రతి రోజు కనీసం రెండు గంటల పాటు యోగా చేస్తే మనస్సు ప్రశాంతంగా, ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## రూ. 25 వేలు విరాళం

నడిగూడెం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

స్థానిక శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో భోజనశాల నిర్మాణానికి గాను దాత ముందుకు వచ్చి రూ. 25 వేలు విరాళం ప్రకటించారు. రిటైర్డ్ ఎంఈవో గోపతి భిక్షమయ్య, పుష్పావతి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు గోపతి రవికుమార్, లాస్విత దంపతులు సోమవారం రూ. 25 వేలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, పసుపులేటి భిక్షం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయితీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయాలి

మునగాల, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 12న తెలంగాణ గ్రామపంచాయితీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటియు అనుబంధం) గ్రామపంచాయితీ సిబ్బంది పాదయాత్రను జయప్రదం చేయాలని జిపి వర్కర్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు సోమపంగు రాధాకృష్ణ కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయితీ సిబ్బంది పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ సందర్భంగా జిపి వర్కర్స్ రాష్ట్ర కమిటీ సభ్యులు సోమపంగు రాధాకృష్ణ, బచ్చలకూర స్వరాజ్యంలు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి లేబర్ కోడ్‌లు తెచ్చిందన్నారు. ఈ కోడ్‌ల వల్ల గ్రామపంచాయితీ సిబ్బందికి కార్మిక చట్టాలు వర్తించకుండా కుట్ర పన్నిందన్నారు. గ్రామపంచాయితీ సిబ్బందిలో అధిక శాతం దళిత గిరిజనులు, బలహీనవర్గాలకు చెందిన పేదలు ఉన్నారని, పాలకులు మారినా వారి బతుకులు మారడం లేదన్నారు. గ్రామపంచాయితీ కార్మికులను పర్మినెంట్ చేసి కనీస వేతనం నెలకు రూ. 26 వేలు ఇవ్వాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని పలు డిమాండ్లతో కూడిన సమస్యల పరిష్కారానికి సాగుతున్న పాదయాత్రను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిపి వర్కర్ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, రేణుక, లంజపల్లి భిక్షం, ఎల్. నాగార్జున, దుర్గారావు, తిరపమ్మ, మేరుగ తిరపయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోటెత్తిన భక్త జనం

కోదాడ రూరల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని నల్లబండగూడెం లింగమంతుల జాతరకు సోమవారం భక్తులు పోటెత్తారు. ఓ లింగా అంటూ భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరిన అనంతరం తమ మొక్కులను చెల్లించుకున్నారు. చుట్టుపక్కల గ్రామాల నుండి, జిల్లాల నుండి భక్తులు భారీగా తరలివచ్చారు. రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఆంధ్రప్రదేశ్ నుండి కూడా భక్తులు అధికంగా వచ్చారు. సర్పంచ్ సుశీల బెంజిమెన్ ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేశారు. బిజెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన కబడ్డీ, క్రికెట్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు. రాష్ట్రంలో పెద్దగట్టు జాతరగా లింగమంతుల జాతర ఉండగా ప్రస్తుతం నల్లబండగూడెం లింగమంతుల జాతర చిన్నగట్టు జాతరగా పేరొందింది. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా రూరల్ పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి యరమాల క్రాంతికుమార్, ఉపసర్పంచ్ కొల్లూరి రామారావు, మాజీ సర్పంచ్ రంగారావు, మాజీ ఎంపిటిసి శరబయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంచుగంటి గోపి, గోను గోపి, మెండెం గోపి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

మునగాల, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో వికలాంగుల సంక్షేమాన్ని విస్మరించిందని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ విమర్శించారు. సోమవారం మండల పరిధిలోని కృష్ణానగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రూ. 10 వేల కోట్లతో దివ్యాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వం పైసా కూడా ఇవ్వకుండా వికలాంగుల సమాజాన్ని విస్మరించారని, వెంటనే రూ. 10 వేల కోట్లతో వికలాంగుల సంక్షేమానికి బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది వికలాంగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలన్నారు. లేని పక్షంలో వికలాంగుల సమాజం సిద్దిపేట నుండి సింహగర్జన చేపడుతుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు తగరం బాబు, స్వాతి, మనస్వి, తగరం గౌతమ్, ఊరుకొండ శరణ్య, వాసంశెట్టి నవదీప్, మేడిపల్లి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న భాషా పండిట్‌ల సహాయ నిరాకరణ

### 9, 10 తరగతులకు నిలిచిన బోధన

నడిగూడెం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ గ్రేడ్ – 2 భాషా పండితులు ఈ నెల 1 నుండి చేపట్టిన సహాయ నిరాకరణ కొనసాగుతుంది. సోమవారం 6వ రోజుకు చేరింది. 9, 10వ తరగతులకు బోధనను నిలిపివేశారు. గత మూడు దశాబ్దాలుగా పదోన్నతులకు నోచుకోక భాషా పండితులు, పీఈటిలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వం ప్రస్తుతం చేపట్టిన పదోన్నతుల్లో తమకు అవకాశం ఇవ్వకపోవడంతో సహాయ నిరాకరణ చేపట్టారు. ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న గ్రేడ్–2 భాషా పండితులు కొంత కాలంగా ఆందోళనలు చేపడుతున్నప్పటికీ స్పందన కొరవడడంతో తిరిగి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఒక వైపు ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి దరఖాస్తుల గడువు కూడా ముగిసింది. అధికారులు సీనియారిటీ జాబితాలను రూపొందించడంలో నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో తమ సమస్య పరిష్కారానికి నోచే పరిస్థితి కనిపించకపోవడంతో భాషా పండితులు సహాయ నిరాకరణ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. పదవ తరగతి వార్షిక పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో 9, 10వ తరగతులకు బోధన నిలిపివేయడంతో విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వం స్పందించి పదోన్నతులు కల్పించాలని భాషా పండితులు కోరుతున్నారు. 10వ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. భాషా పండితులు 9, 10 తరగతులకు బోధన నిలిపివేయడంతో సదరు సబ్జెక్టుల ప్రత్యేక తరగతులు కొనసాగడం లేదు. పరిస్థితి ఇదే విధంగా కొనసాగితే విద్యార్థులు నష్టపోనున్నారు.

## కొనసాగుతున్న కంటి వెలుగు శిబిరం

కనగల్, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

మండలంలోని కనగల్, దోరేపల్లి గ్రామాల్లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం సోమవారం కొనసాగింది. బుధవారం కనగల్‌లో 141 మందికి, పగిడిమర్రిలో 144 మందికి పరీక్షలు నిర్వహించి వరుసగా 12, 20 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. కనగల్‌లో 01, పగిడిమర్రిలో 02 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద మృతులకు సంతాపం

నడిగూడెం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

మునగాల మండలం ముకుందాపురం వద్ద జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన ఎస్‌కె అబ్దుల్ ఘని, పఠాన్ షరీఫ్ ఖాజా మృతి చెందగా పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు సంతాపం తెలిపారు. సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. పార్థివదేహాలపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జడ్పీటీసీ బాణాల కవిత నాగరాజు, సర్పంచ్ వెంకటరెడ్డి, ఉపసర్పంచ్ నసీమా, బిఆర్ఎస్ నాయకులు నీలకంఠం వెంకటేశ్వర్లు, ఎస్‌కె జలీల్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె ఖలీల్ అహ్మద్ తదితరులు సంతాపం తెలిపారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

శాలిగౌరారం, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)



జాతీయ మానవ హక్కుల కమీషన్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కమిటీ సలహా మేరకు సోమవారం శాలిగౌరారం జాతీయ మానవ హక్కుల మండల కమిటీ ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులు వేపూరి వరంకుశం తన కూతురు వేపూరి వేపూరి విద్యాభారతి జ్ఞాపకార్థం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఔట్ పేషెంట్‌లకు, మానసిక వికలాంగులు, వృద్ధులకు తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో జాతీయ మానవ హక్కుల మండల కమిటీ అధ్యక్షులు ఆల్లే రాములు, ప్రధాన కార్యదర్శి సిలివేరు కిరణ్‌కుమార్, కమిటీ సభ్యులు దాసరి దేవచిత్తం, దాసరి రామచంద్రరాజు, వేముల భరత్, సిరపంగి సత్యం, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో కార్యక్రమం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని భీమునిదుబ్బ ప్రాంతంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని టీపీసీసీ నాయకులు జువ్వాడి కృష్ణారావు సోమవారం ప్రారంభించారు. వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్‌తో కలిసి వార్డులో పాదయాత్ర చేస్తూ గడపగడపకు గతంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరు గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్‌జోడో యాత్ర కొనసాగింపుగా రాష్ట్రంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జోడో యాత్రను మొదలు పెట్టామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరుతో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఇంకా అట్టడుగు స్థాయి చేరుకుంటు న్నారన్నారు. అనంతరం మాదాపూర్ కాలనీలో మహ్మద్ అర్షద్ గుండెపోటుతో మృతి చెందగా, ఆయన భౌతికకాయానికి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ, మండలా ధ్యక్షులు తిరుమల గంగాధర్‌గౌడ్, కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్య నారాయణ, కోరుట్ల నియోజక వర్గ యువజన అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, నాయకులు భాజన్న, నర్సయ్య, వెంకట్, రిజ్వాన్, అమర్, సత్యనారాయణ, రంజిత్, రాజేష్, విజయ్, శ్రీను, ముజిబిత్ భాస్కర్, అజయ్, నసీర్, మహిళలు పాల్గొన్నారు.

## చిత్తలూరి రామనాథం మృతి పట్ల సంతాపం

అనంతగిరి, ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన చిత్తలూరి రామనాథం మృతి చెందడంతో సోమవారం సూర్యాపేట జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు వనపర్తి లక్ష్మీనారాయణవర్మ, రామినేని శ్రీనివాస్, పూర్ణ చందర్‌రావు, చిలకమూడి విశ్వేశ్వరరావు, చిత్తలూరి సుధాకర్, వెంకటేశ్వర రావు, రామినేని మల్లిఖార్జున్‌రావులు భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు.

## కరాటే ఛాంపియన్ షిప్‌లో కోరుట్ల విద్యార్థులకు పతకాలు



కోరుట్ల, ప్రభాతవార్త

నర్సంపేట్ పట్టణంలో నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీల్లో పట్టణానికి చెందిన గ్రీన్‌వుడ్ స్కూల్ 5గురు విద్యార్థులు పాల్గొనగా, కటా విభాగంలో అబ్దుల్ ముజీబ్, అబ్దుల్ ముఖీషేత్ గోల్డ్‌మెడల్, వినయ్‌కుమార్, ఉషేద్ అలీఖాన్ సిల్వర్ మెడల్, షైమా మెహరీస్ బ్రౌన్ మెడల్ కైవసం చేసుకున్నారు. పతకాలు సాధించిన విద్యార్థులను టోర్నమెంట్ ఆర్గనైజర్ రాచ శ్రీనుబాబు, టెక్నికల్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా బ్లాక్‌బెల్ట్ గణేష్ ముర్గజె, వర్ల్డ్ కోఆర్డినేటర్ విజయ్‌కుమార్‌గౌడ్, చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ ఇండియా బ్లాక్ బెల్ట్ మల్లిఖార్జున్‌గౌడ్, సంతోష్‌కుమార్, పవన్, ఆకాశ్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ అబ్దుల్ మొయిజ్, ప్రిన్సిపాల్ ఉమేరియా సుల్తానా, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల గౌరవ వేతనం పెంచుతున్నప్పటి నుండి వేతనాలు పెంచి ఇతర సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు డిమాండ్ చేశారు. స్థానిక సి.ప్రభాకర్ భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోరుట్ల మిడ్‌డే మీల్స్ వర్కర్స్‌కు గత సంవత్సరం అసెంబ్లీ సాక్షిగా గౌరవ వేతనాన్న రూ. వెయ్యి నుండి రూ. 3వేల వరకు పెంచుతున్నట్లు ప్రకటించి కేవలం జీఓ విడుదల చేశారన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 8న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. అనంతరం ఛలో హైదరాబాద్ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునుగూరి హన్మంతు, చెన్నవేని దశరథం, ఎండీ.ఉస్మాన్, రజియా, పద్మా, పరమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## యువతకు ప్రోత్సాహం

కథలాపూర్, ప్రభాతవార్త



మండలంలోని దుంపేట్ గ్రామంలో బీజేపీ వేములవాడ నియోజకవర్గ నాయకులు, బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొడిపెల్లి గోపాల్‌రెడ్డి యువతకు క్రికెట్ బ్యాట్స్ అందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత జాతీయత వాదం వైపు నడిపించాలని, గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని యువకులని ప్రోత్సహించాలన్నారు. యువత క్రీడల్లో ముందు ఉండాలని, చెడు వ్యసనాలకు అలవాటు పడుతున్న ఈ తరుణంలో ప్రతి గ్రామంలో యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ అంబటి పురుషోత్తం, ప్రశాంత్, అనీల్‌రెడ్డి, అరవింద్, షారుఖ్, సంజయ్, మనోజ్, బన్నీ, మిథున్, విష్ణు, శ్రవణ్, గణేష్, ఆనంద్, రుతిక్, నవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన రిపోర్టర్ రిజ్వాన్ అంతిమయాత్ర

కోరుట్ల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా కేంద్రంలో కారు అదుపు తప్పి కెనాల్‌లో పడి మేడిపల్లి మండల వార్త రిపోర్టర్ మహ్మద్ రిజ్వాన్ (35) మృతి చెందాడు. జిల్లా కేంద్రంలోని బీట్ బజార్ ప్రాంతంలోని మజీద్ వద్ద నుండి ర్యాలీగా ఖబరస్తాన్ వరకు వచ్చి అంత్య క్రియలు నిర్వహించారు. చిన్న వయస్సులోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులంతా కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆయన కుటుంబాన్ని జగిత్యాల, కోరుట్ల మండలాల వార్త దినపత్రిక రిపోర్టర్లతో పాటూ పలు పత్రికా రిపోర్టర్‌లు పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని హామి ఇచ్చారు. రిజ్వాన్‌కు భార్యతో పాటూ ఒక కుమార్తె, ఇద్దరు కుమారులున్నారు.

## ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

చొప్పదండి (ప్రభాతవార్త):

పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో మధ్యాహ్న బోజన కార్మికులు తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. మధ్యాహ్న బోజన కార్మికుల జీతం వెయ్యి రూపాయల నుండి మూడువేల రూపాయలు పెంపు చేసినందుకు మధ్యాహ్న బోజన కార్మికులు సంతోషంతో ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న బోజన కార్మికుల సంఘం మండలశాఖ అధ్యక్షులు జేరిపోతుల లక్ష్మీ, మమత, షైనీ, సింగాసాని లక్ష్మీ, రామిల్ల ప్రమీల, షఫీ, వసంత, పద్మ, కళ్యాణి, అబేద, మధ్యాహ్న బోజన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బడ్జెట్ ప్రజల సకల జనుల బడ్జెట్

చొప్పదండి (ప్రభాతవార్త):

అసెంబ్లీలో జరుగుతున్న బడ్జెట్ సమావేశాలలో ఆర్థిక మంత్రి హరీష్‌రావు ప్రవేశపెట్టిన తెలంగాణ బడ్జెట్ ప్రజల సకల జనుల బడ్జెట్‌గా ఉందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. రాజకీయ చరిత్రలో కని విని ఎరుగని రీతిలో సంక్షేమానికి పెద్దపీట వేసిన ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం పని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో గడప గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పనిచేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని కొనియాడారు. 2023-24 ఆర్థిక సంవత్సరం వార్షిక బడ్జెట్ 2,90,396 రూపాయల కోట్లు ప్రవేశపెట్టి పెద్దపీట వేసి అభివృద్ధికి అగ్రతాంబూలం తెలంగాణ ప్రభుత్వం వేసిందని అన్నారు ఈబడ్జెట్‌తో ప్రతిపక్షాలకు చెంపపెట్టులా మారిందని అన్నారు.

## కెసిఆర్ చిత్రపటానికి పాలాబిషేకం

రామడుగు (ప్రభాతవార్త):



ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న బోజన వంట కార్మికులకు ముఖ్యమంత్రి కెసిఆర్ నెలకు మూడువేల రూపాయల జీతం పెంచిన సందర్భంగా మండల కేంద్రంలో మధ్యాహ్న బోజన వంట కార్మికుల సంఘం ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి కెసిఆర్ చిత్రపటానికి చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న బోజన వంట కార్మికుల సంఘం అధ్యక్షురాలు రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శి, పద్మ, శాంత, సరోజన, పుష్పలత, సత్తెమ్మ, లత, వనిత మదురమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే చాంపియన్ షిప్‌లో విద్యార్థుల ప్రతిభ

రామడుగు (ప్రభాతవార్త):



గోజిరాయి తొమ్మిదవ జాతీయస్థాయి కుంపు కరాటే చాంపియన్ షిప్ పోటీలో కరీంనగర్ పట్టణంలోని పంక్షన్ హాల్ లో సోమవారం నిర్వహించగా గోపాల్‌రావుపేట లోని అక్షర హైస్కూల్ 10 మంది విద్యార్థులు మొత్తం చాంపియన్ షిప్‌ను సాధించారు. ఈ సందర్భంగా చొప్పదండి సిఐ గోపతి రవీందర్ విద్యార్థులను అభినందించారు. ఈకార్యక్రమంలో కరస్పాండెంట్ మినుకుల మునీందర్, జపాన్ కరాటే అసోసియేషన్ మాస్టర్ సుంకె రాజు, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి జోడో పోటీలకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

రామడుగు (ప్రభాతవార్త):



మండలంలోని దేశరాజుపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు 7,8 తేదీలలో కరీంనగర్‌లో జరిగే రాష్ట్రస్థాయి జోడో పోటీలకు ఎంపికైనట్లు పాఠ శాల ప్రధానో పాధ్యా యులు ఎం. పవన్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపాడు. బాలికల విభాగంలో స్వాతి, కావ్య, మానస, దివ్య, బాలుర విభాగంలో శ్రీకాంత్, అజయ్, ఎంపికయ్యారని తెలిపారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయులు ఎంపిటిసి వంచ మహేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రత్నాకర్ రెడ్డి, విద్యా కమిటి చైర్మెన్ జిలాల జూడో సంఘం అధ్యక్ష కార్యదర్శులుహర్షం వ్యక్తం చేసినట్లు ఒక ప్రకటనలోతెలిపారు.

## రైతులు కూరగాయాల సాగుపై దృష్టి సారించాలి

### డిఆర్‌డిఓ కాళిందిని

చిట్యాలరూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త




గ్రామాల్లో రైతులు నెట్‌హౌస్ పద్ధతిలో బహుళ రకాల కూరగాయలు, ఆకుకూరలు సాగు చేయడం ద్వారా ఏడాది పొడవునా అధిక లాభాలు పొందవచ్చని డీఆర్డీఏ పీడీ కాలిందని అన్నారు. చిట్యాల మండలం పేరేపల్లి గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, స్త్రీనిధి ఆధ్వర్యంలో క్లస్టర్ బేస్ నెట్ హౌస్ పద్ధతి ద్వారా ఉద్యాన పంటల సాగు, మార్కెటింగ్‌పై సోమవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళా రైతులు బయట పనులకు వెళ్లకుండా కేవలం 4గుంటల భూమిలో నెట్ హౌజ్ పద్ధతిలో కూరగాయలు సాగు చేయడం ద్వారా అధిక ఆదాయంను పొందవచ్చన్నారు.మహిళలకు స్త్రీనిధి(డీఆర్డీఏ)ద్వారా లోను కూడా పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్త్రీనిధి మేనేజర్ మహేందర్, నెట్ హౌజ్ మేనేజర్ మధుప్రసాద్, ఉద్యానశాఖ అధికారి రావుల విద్యాసాగర్, సర్పంచి అంతటి వెంకటేశ్‌గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## భాషా సామర్థ్యాలు పెంపొందించాలి

### సెక్టోరల్ అధికారి రాజేష్

బుగ్గారం,ప్రభాతవార్త :



విద్యార్థుల్లో భాషా సామర్థ్యాలు పెంపొందించేలా ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని జిల్లా సెక్టోరల్ అధికారి రాజేష్ పేర్కొన్నారు.సోమవారం బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఉపాధ్యాయులను ఉద్దేశించి సెక్టోరల్ అధికారి మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్ సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల భాషా సామర్థ్యాలు పరిశీలిస్తూ వారి ప్రగతిని స్టూడెంట్ ట్రాకర్ ఆఫ్‌లో నమోదు చేయాలన్నారు.ఉపాధ్యాయుల కృషి వలన ఎఫ్ఎల్ఎన్ నిర్వహణలో రాష్ట్రంలో జగిత్యాల జిల్లా ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు.ఇదే ఉద్యమ స్ఫూర్తితో ఉపాధ్యాయులు పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాల గంగాధర్,కార్యదర్శి శ్రీధర్,సిఆర్‌పి పురుషోత్తం,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో బిజెపి గెలుపుకోసం కృషిచేయాలి

ధర్మపురి, ప్రభాతవార్త :



రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారం సాధించేలా ప్రతి కార్యకర్త పనిచేయాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం అన్నారు. ధర్మపురి మండల కేంద్రంలో సోమవారం బిజెపి పట్టణ కార్యవర్గ సమావేశాన్ని పట్టణ అధ్యక్షుడు బెజ్జారపు లవన్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి హాజరైన మర్రిపెల్లి సత్యం మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం కార్యకర్తలకు, నాయకులకు పలు సూచనలు అందించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎనిమిదేళ్ల పాలన కాలంలో హామీలు ఇచ్చి నెరవేర్చని పథకాల గురించి ఎండగట్టాలని పేర్కొన్నారు. ఫిబ్రవరి 10 నుండి 25 వరకు స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలంగాణలో రైతులు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే రాష్ట్రంలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, కస్తూరి శరత్, గాలి భాస్కర్, బాకి రాజేష్, మూర్తి, మల్లేష్, పల్లెర్ల సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వెంకటేశ్వర స్వామి రథోత్సవం

### తరలివచ్చిన వేలాది భక్త జనం

వెల్గటూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి వెంకటేశ్వర స్వామి ఐదు రోజుల పాటు జరిగిన బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత ప్రధాన ఘట్టం స్వామి వారి రథోత్సవం సోమవారం వైభవంగా కనుల పండుగగా ఘనంగా నిర్వహించారు. గుట్ట పైన ఉన్న వెంకటేశ్వర స్వామికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారు అమ్మ వార్లను పల్లకిలో కూర్చోబెట్టి భక్త జన సందోహం మధ్య గుట్టపై నుంచి వేద పండితుల మంత్రోచ్ఛారణలు,సన్నాయి మేళాల మధ్య వెంకటేశ్వర స్వామి గోవిందా నామ స్మరణతో గుట్ట క్రిందికి తీసుకవచ్చారు. హోమ కార్యక్రమాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి,అన్ని రకాల పూల మాలలతో అలంకరించిన రథంపై ఆశీనులు గావించారు.భక్తులు స్వామి వారి రథం దగ్గర టెంకాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు.భక్త జన సందోహం మధ్య గోవిందా నామ స్మరణతో భక్తులు పోటాపోటీగా రథాన్ని ముందుకు లాగుతూ రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ రథోత్సవం

బుగ్గారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలోని స్థానిక ముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ రథోత్సవం ఘనంగా నిర్వహించారు.ప్రతి సంవత్సరం దావల పౌర్ణమి మరుసటి రోజున నిర్వహించడం జరుగుతుంది.ఒగ్గు కళాకారుల విన్యాసాలతో డప్పుల చప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో అమ్మవార్లను ఊరేగింపుగా వచ్చి అమ్మవార్లకు బోనాలు,గావు పిల్లలతో మొక్కులు చెల్లించి అనంతరం రథోత్సవం జరుగుతుంది.అంగరంగ వైభవంగా జరిగిన రథోత్సవంలో మండల కేంద్రంలోని అన్ని గ్రామాలతో పాటు వివిధ జిల్లాల ప్రజలు మొక్కులు చెల్లించుకోవడం జరిగింది.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు,అధికారులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## 2750 మందికి కంటి పరీక్షలు పూర్తి

### నేడు సీతారాంపూర్‌లో కంటి వెలుగు ప్రారంభం

### మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్

చిగురుమామిడి, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గ్రామీణ ప్రాంతాల్లో చక్కటి ఫలితాల్ని ఇస్తుంది. ఇందులో భాగంగా చిగురుమామిడి మండలంలో గత జనవరి నెలలో ప్రారంభమైన కంటి వెలుగు కార్యక్రమం చిగురుమామిడి, చిన్న ముల్కనూర్, పీచుపల్లి గ్రామాల్లో ఇప్పటి వరకు 2750 మందికి కంటి పరీక్షల ప్రక్రియ పూర్తి చేసినట్లు మెడికల్ ఆఫీసర్ డా: ధర్మనాయక్ సోమవారం రోజున విలేకరుల సమావేశంలో తెలిపారు. వీరు మాట్లాడుతూ రీడింగ్ అద్దాలతో బాటు ప్రిస్క్రిప్షన్ అద్దాల కోసం ఆన్‌లైన్‌లో ఆర్డర్ పెట్టి అందజేస్తున్నట్లు ధర్మనాయక్ తెలుపుతున్నారు. ఇప్పటి వరకు చిన్న ముల్కనూర్, పీచుపల్లి గ్రామాల్లో కంటి వెలుగు శిబిరం ముగిసిందన్నారు. చిగురుమామిడిలో మాత్రం కొనసాగుతుందని, మంగళవారం రోజు నుండి సీతారాంపూర్ గ్రామంలో కూడా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని, అయిదు రోజులు బాటు ఈ శిబిరం కొనసాగు తుందన్నారు. కావున ఆయా గ్రామాల్లోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ ధర్మనాయక్ కోరుతున్నారు. ఈ కంటి వెలుగు కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లతో బాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొంటున్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగంపై వివక్ష

### ప్రభుత్వ సంస్థలు కాపాడాలంటూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు ప్రధానమంత్రి దిష్టి బొమ్మ దహనం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగంపై వివక్ష చూపడంతోనే రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారని జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షు రాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్థానిక ఇందిరాభవన్ నుండి ఎల్ఐసి కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కాపాడుదాం.. కాపాడుదాం...ప్రభుత్వ సంస్థలు కాపాడుదాం... మోడీ....డౌన్...డౌన్ దేశ్‌కి కోన్ కరేగా.... కోన్ కరేగా....దేశ్‌కి రక్ష హం కరెగా....హమ్ కరేగా.....అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రోడ్డుపై బైఠాయించారు, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ప్రధానమంత్రి నరేంద్రమోడీ దిష్టిబొమ్మ దహనం చేశారు.అనంతరం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి,పిసిసి సభ్యులు గిరి నాగభూషణం మాట్లాడుతూ లాభాల్లోని సంస్థలను మోడీ తన స్నేహితుడు ఆదానికి కట్టబెడుతున్నారని ఆరోపించారు.పార్లమెంటులో ఆదానీ గురించి చర్చించడానికి సమయం ఇవ్వకపో వడానికి కారణం ఏమిటి అని ప్రశ్నించారు.మోడీ గుజరాత్ సిఎంగా ఉన్నప్పటి నుండి అదానీ వేల కోట్లు సంపాదించారన్నారు. ప్రధాన మంత్రి మోడీ పాలనలో మూడేళ్లలోనే అదానీ 100 బిలియన్ డాలర్లు సంపాదించారని అన్నారు.మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఆదానీ సంపాదనలో ప్రపంచ కుబేరుల్లో 3వ స్థానంలో నిలిచారని అన్నారు.హిడెన్ బర్గ్ నివేదికతో పాలసీదార్లు రెండు రోజుల్లో రూ.18 వేల కోట్లు నష్టపోయారని అన్నారు.పాలసీదార్లకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పోరాటం చేస్తుందని అన్నారు.పేద రైతులకు రూ.1000/- కూడా ఆదాయ పన్ను రద్దు చేయని మోడీ ధనికులకు,పెట్టుబడిదారులకు మాత్రం వేలకోట్లు రద్దు చేశారని దుయ్యబట్టారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ కరణ చేస్తూ,లాభాల్లో ఉన్న ఎల్ఐసిని సైతం అమ్మివేస్తున్నారని విమర్శించారు.పేదవారిని విస్మరించి పెట్టుబడి దారులకు రుణాలు మాఫీ చేస్తున్న మోడీ ప్రభుత్వం గద్దె దిగే వరకు కాంగ్రెస్ పోరాటం చేస్తుంద న్నారు. ప్రజా ఆస్తులు అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాలని,ఎల్ఐసి పాలసీ దారుల హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గిరి నాగభూషణం, కాంగ్రెస్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మిదేవేందర్‌రెడ్డి, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ బండ శంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెప్లి మైనార్టీ సెల్ కార్యదర్శి మోయిజొద్దిన్, సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్‌రెడ్డి, గాజుల రాజేందర్, పుప్పాల అశోక్,పులి రాము,యువజన కాంగ్రెస్ జిల్లా అధ్య క్షులు గుండా మధు,మైనారిటీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్,పట్టణ అధ్యక్షుడు నేహాల్,నక్క జీవన్,రజినీకాంత్,ప్రదీప్ పాల్గొన్నారు.

# హాత్ సే హాత్ జోడో అబియాన్ పాదయాత్ర ప్రారంభం

వలిగొండ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా హాత్ సే హాత్ జోడో అబియాన్ పాదయాత్ర రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మాణిక్ రావు రాకె పిలుపు మేరకు చెపట్టిన పాదయాత్ర సోమవారం యాదాద్రి భువనగిరి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి స్థానిక రామాలయాంలో ప్రత్యేక పూజలు నిర్వహించి,జండా ఊరిపి ప్రారంభించారు. వలిగొండ ప్ట్టణంలో ప్రతి ఇంటి ఇంటికి తిరిగి ప్రజల కష్ట సుఖలను తెలసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు అవలంబిస్తున్న ప్రజాన్యటి రేక విధానంపై ప్రవజలు వివరించారు. ప్రాతయాత్ర అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ బారత్ జోడో యాత్ర నిర్వహించి ప్రజల మన్ననల పొందారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అవినీతి అక్రమాలు, ప్రజావ్యతిరేఖ విధానాలపై మండి పడ్డారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏఐఎంఎస్‌ను మంజూరి చేసి నిర్మిస్తే టిఆర్ఎస్ ప్రభుత్వం 9 సంవత్సరాలు గడిచిన పూర్తి స్థాయి వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. స్థానిక శాసనసభ్యులు నియోజిక వర్గంలోని ఎఐఎంఎస్ సాగు నీటి కాలువలకు నిధులు మంజూరి చేయకుండా ఎమి చేస్తున్నారు అని, భువనగిరి, పిలాయిపల్లి, ధర్మారెడ్డి, దీమలింగం, కాల్వల మరమత్తులు చేపట్టి సాగునీరు అందించాలని, ఎమ్మెల్యే అసెబ్లీలో ఇప్పటి వరకు నియోజక వర్గ అభివృద్ధిపై మట్లాడని ఎమ్మెల్యే అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూది రమేష్‌రాజు, జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, కలకం కృష్ణయ్య స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత, శ్రీనివాస్, ఎంపీటీసీ కుందారల యశోద, కోమరయ్య పీటీఓ, పల్లెర్ల బాగ్యమ్మరాజు, వైస్ ఎంపీపీ ఊది రమేష్‌రాజు, వార్డు సభ్యులు వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు. నాయకులు, స్థానిక నాయకులు గారిసే రవి, బత్తిని లింగయ్య, సహదేవ్ పాండు, కాసుల వెంకన్న, ఎమ్మె లింగస్వామి, మల్లేశం, కుంభం విద్యాసాగర్‌రెడ్డి, వెంకట్‌పాపిరెడ్డి, తుమ్మల నర్సయ్య, ఆవుల స్వామి, కాంగ్రెస్ పార్టీ అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ




ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలో వివిధప్రాంతాలనుండి పిర్యాదుదారులు 44 ఫిర్యాదులు సమర్పించారని,వాటిలో ధరణికి సంబంధించిన భూసమస్యలపై,ఆసరా పెన్షన్లు, పంచాయితీ లకు సంబంధించినవి,ఎస్.సి.కార్పొరేషన్,ఇతర శాఖల సమస్యలకు సంబంధించి దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.వాటిని సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈసమావేశంలో కలెక్టరేట్ ఏవో మోతీలాల్,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సంస్కృతికి ప్రతీకలుగా జాతరలు

కోదాడ రూరల్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కోదాడ పట్టణంలోని బోడిగుట్టపై నూతనంగా ప్రతిష్టించిన లింగమంతులస్వామి దేవాలయం వద్ద రెండవ రోజు జాతర అంగరంగ వైభవంగా జరిగింది. అనాధిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం ప్రజలు ఆలయం వద్ద జంతువులను బలిచేసి తమ మొక్కులను తీర్చుకున్నారు. సోమవారం రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ జాతరకు విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతరలు, పండుగలు తెలంగాణ సంస్కృతిలో భాగమని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డకే పండుగలకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. భక్తి భావనలు పె ంపొందించే ఇలాంటి జాతరలు ప్రజలందరిలో ఐక్యతను చాటుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ గుడి, చెరువు చుట్టూ చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, కల్లూరి పద్మజ, ఈదుల కృష్ణయ్య, మాదాల ఉపేందర్, శ్రీనివాస్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తగ్గని చకిలం



తిప్పర్తి 6,ఫిబ్రవరి,ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుడు, బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ నియోజకవర్గ మాజి ఇంచార్జ్ చకిలం అనిల్ కుమార్ ఆరంభించిన ఉద్యమకారుల ఆత్మగౌరవ పోరు ఒక్కో గ్రామాల వారిగా ఉదృతం చేస్తున్నారు. పార్టీలోని ఉద్యమకారులను,సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి వైఖరిపై అసంతృప్తి ఉన్న అసమ్మతివాదులతో వరుస బేటీలు నిర్వహిస్తూ చాపకింద నీరులా వారందరినీ సమీకరిస్తూ తన ఉద్యమ పోరుకు పదును పెడుతున్నారు.సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమకారులతో చకిలం భేటి అయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఉద్యమకారులు మాట్లాడుతూ స్వరాష్ట్రం కోసం ఉద్యమించినవారికి , సీనియర్‌లకు పార్టీలో తగిన గుర్తింపు ,పదవులు , ప్రభుత్వ పథకాలలో భాగాస్వామ్యం దక్కలేదంటూ వాపోయారు. చకిలం మాట్లాడుతూ పార్టీలో ఉద్యమకారులకు జరుగుతున్న అన్యాయాన్ని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లేందుకు ఒత్తిడిలకు లొంగకుండా పోరాడాలని అటువంటి వారంతా తనతో కలిసి నడవాలని కోరారు.

# ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయి;

కొండేటి మల్లయ్య

రామన్నపేట, ఫిబ్రవరి6 ప్రభాతవార్త

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడానికే అఖిలభారత కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ హాత్ సే హాత్ జోఢో యాత్ర చేపట్టినట్లు టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య స్పష్టం చేశారు. పి.సి.ఇ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం మండలంలోని నీర్నెంల గ్రామం నుండి హాత్ సే హాత్ జోఢోఅభియాన్ యాత్రను వారు ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలు కల్పించడంలో, రాష్ట్రంలో పేదలకు గృహ నిర్మాణాలు కల్పించకపోవడంతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హాయాంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడంతో పాటు నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించినట్లు, మళ్ళీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ వైఫల్యాలనువివరిస్తూ ముద్రించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి సాల్వేరు అశోక్, పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి జమీరుద్దీన్, అయ్యాడపు నర్సిరెడ్డి, మహ్మద్ ఎజాస్, గురుకు శివ, నోముల లింగస్వామి, మహేశ్వరం అశోక్, పెరుమాళ్ళ నవీన్‌కుమార్, నారాయణ, నాగంటి మారయ్య పాల్గొన్నారు.



# మండల బిజెపి కార్యవర్గ సమావేశం

అడవిదేవులపల్లి,6ప్రభాతవార్త:




మండల కేంద్రంలోని గౌతమి పాఠశాలలో సోమవారం బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పెద్దింటి కొండలు అధ్యక్షతన మండ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా నియోజకవర్గ పాలక అధ్యక్షురాలు కవిత పాల్గొన్నారు. సమావేశంలో మండలంలోని పలు సమస్యలపై చర్చించి నివేదిక తయారుచేసి ,తీర్మానించి ఆమోదించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్యకర్తల సేవలు పార్టీ బలోపేతానికి చాలా అవసరమని,అందుకు ఎల్లవేళలాసిద్ధంగా ఉండాలని కోరాడు. రానున్న ఎన్నికల్లో బిజెపి అధికారమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు.మండల అధ్యక్షులు మండలంలో పోడు భూములను సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాపాస్ పుస్తకాలు రాక ఇబ్బందులకు గురిఅవుతున్నారని సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ధరణిరెడ్డి, లచ్చిరెడ్డి, కన్వీనర్లు రతన్‌సింగ్, సాధినేని శ్రీనివాస్, సైదులు,రమేష్‌కుమార్,సరిత, పార్లమెంట్ ఇంన్చార్జ్ స్వామికుమార్, కూరాకుల రవీంద్రకుమార్ పాల్గొన్నారు.

# కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

కంటివెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అనుముల పాండమ్మ అన్నారు. కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని సత్యనారాయణపురం గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని జడ్పిటిసి భారతి, సర్పంచ్ మద్దూరు శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందత్వరైత తెలంగాణ కొరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు వైద్యారోగ్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. మండల వైద్యాధికారి డాక్టర్ రమాత శంకర్ మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడంతోపాటు మందులు అద్దాలు అందజేయున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంజయ్, టీం లీడర్ లక్ష్మీనారాయణ వైద్యారోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.